VISALAANDHRA, VIJAYAWADA -4• Phone 376 • • • Regd No. H-203

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరం	రు. 31 00	రు. 34 00
ఆరు మాసాలు	15.50	17 00
మూడు మాసాలు	7 75	8 50
ఒక మాసం	2.65	2 90

విశాలాంధ్ర

20/1/65

సంపుటి 14 సంచిక 309] విజయవాడ • 26-1-1965 మంగళవారం [6 పేజీలు 8 పై

హోటల్ అజంతా
(అందాల ఆంధ్రరాజధాని హైద్రాబాద్ నడిబొడ్డున
కోఠీసెంటరులో ఇండియన్ బ్యాంకుపైన)
పరిశుభ్రమైన మాంసాహార, శాఖాహారశాల
ఇంటిని మరపించే రుచి, శుచి
ఫామిలీలకు పార్టీలకు ప్రత్యేక వసతులు ఫోన్: 46997
(ప్రాప్రయిటర్లు, అట్లూరి నారాయణప్రసాద్, చెరుకూరి లక్ష్మయ్యచౌదరి

కేరళలో వామపక్షఐక్యసంఘటన నిర్మాణానికై పునఃప్రయత్నం

త్రిచూర్‌లో జరిగిన భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సెక్రటేరియట్ సమావేశ నిర్ణయం

ప్రస్తుత కరువుభత్యం సూత్రం పనికిరాదు

దానిని మార్చాలనీ, ధరలను స్థిరీకరించాలనీ దాస్ కమిషన్ సిఫార్సులు

న్యూఢిల్లీ, జనవరి 25

పేకమిషన్ కరువుభత్యం సూత్రాన్ని మార్చడం అవసరమనీ, ఆ సూత్రంలోని లోపాలవల్ల ఉద్యోగులకు చాలా అన్యాయం జరిగిందనీ దాస్ కమిషన్ తన నివేదికలో తెలియజేసింది ధరల స్థిరీకరణవల్ల దేశ విధాన నిర్దేశకులు అత్యవసరంగా తమ దృష్టిని లగ్నంచేయాలనీ, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కరువుభత్యం గురించి దర్యాప్తు జరిపిన సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ దాస్ తమ నివేదికలో నొక్కి చెప్పారు.

ఈ నివేదిక యీ నెల మొదటివారంలోనే కేంద్ర ప్రభుత్వానికి సమర్పించబడింది.

ధరల స్థిరీకరణ లేకుండా, ధరలు పెరిగి నప్పుడల్లా కరువుభత్యం పెంచడం నిరుపయోగమనీ, అది ఒక విషవలయంలా తయారై, కరువుభత్యం పెరిగినా వుద్యోగులకు యెలాంటి ప్రయోజనం లేకుండాపోతుంది కనుక, దేశ విధాన నిర్దేశకులు, ధరల స్థిరీకరణకు తమ శక్తినంతా వినియోగించి కృషిచేయడం అవసరం అని ఆయన చెప్పారు. యావత్తు దేశ ప్రయోజనాలను దృష్టిలో వుంచుకుంటూ ఉత్పత్తిదారులూ వినియోగదారులూకూడా యిబ్బంది పడకుండా వుండే విధంగా ప్రభుత్వం వ్యవహరించాలన్నారు.

పోలీసు రిపబ్లిక్ దినోత్సవ పతాకాలు

న్యూఢిల్లీ, జనవరి 3

[తమ నిందదగిన వేషను చేసినందుకు అయిదుగురు పోలీసు హైర్ సర్వీసు ఉద్యోగులకూ, తమ విధులను వ్రతికావంతంగా నిర్వహించినందుకు 74 మంది ఉద్యోగులకు రిపబ్లిక్ దినోత్సవ పతాకాలను బహూకరించడానికి రాష్ట్రపతి ఆమోదించాడు.

పేకమిషన్ - డి. ఎ. సూత్రం

1958 దరిమిలా పెరిగిన ధరల దృష్ట్యా, పేకమిషన్ రూపొందించిన కరువుభత్యం పార్శ్వాల ప్రయోజనకూన్యమైంది. అది ఉద్యోగులకి రెండువిధాల అన్యాయం చేసింది. (1) వారి నిజవేతనాలలో తయారైన యీర్పడిన మేరకు న్యాయమైన ప్రతిఫలం ముట్టచెప్పలేక పోయింది. 2 ఆ పార్శ్వాల మేరకు కరువుభత్యం నర్దుబాటుకు నిర్దేశించిన వ్యవధికూడా చాలా హెచ్చుగా వుంది అందువల్లనూ వారికి అన్యాయం జరిగింది అని ఆయన వివరించారు.

ఈ నర్దుబాటు వ్యవధి, ఎన్ని పాయింట్ల పెరుగుదలకు యెంత కరువుభత్యం చెల్లించాలనే రెండు అంశాలను కూడా సమగ్రంగా వునరాలోచించడం అవసరం. ఈ సూత్రంలో కొంత మార్పు చేయడం అవసరం. ప్రతి ఆరు మాసాల వ్యవధిలోనూ అంతకు క్రితం 3 మాసాలలో పెరిగిన లేదా తరిగిన సగటు 5 పాయింట్ల సూచిమేరకు కరువుభత్యం నర్దుబాటుకావాలని కేంద్ర ఉద్యోగుల్లో అత్యధిక సంఖ్యాకులు కోరుతున్నారని శ్రీ దాస్ చెప్పారు.

వలస వ్యతిరేక, సామ్రాజ్య వాద వ్యతిరేక, అభివృద్ధికర-విప్లవకర శక్తులను బలపరచడానికే ఇండొనీషియా బాన నుంచి తొలగిందని ఇండొనీషియా విదేశాంగ మంత్రి సెక్కిగోర్ అన్నారు.

కాంగ్రెసూ, అభివృద్ధి నిరోధక శక్తుల ఓటమికి ఇది అత్యవసరమని స్పష్టీకరణ

[తిచూర్, జనవరి 24

కేరళ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెసును, మితవాద అభివృద్ధి నిరోధక మతవాదశక్తుల్ని ఓడించేందుకు పోటీపార్టీనికూడా కలుపుకొని బలమైన ఐక్యసంఘటన నిర్మాణానికి తిరిగి ప్రయత్నం చేయాలని కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శివర్గం తీర్మానించింది

కాంగ్రెసుకు వ్యతిరేకంగా, ఆదేవిధంగా మతవాద మితవాద అభివృద్ధి నిరోధక శక్తులకు వ్యతిరేకంగా అభివృద్ధికర, ప్రజాస్వామిక శక్తుల్ని ఐక్యపర్చటంలో ఎన్ని ఇబ్బందులు ఎదురయినా, ఎన్నిచిక్కులు వచ్చినా తిరిగి గట్టి ప్రయత్నం చేయాలని ఆ తీర్మానంలో నిర్ణయం చేసి చి.(ఈవార్త నిన్నటికు స్తూంగా ఇచ్చాము)

జనవరి 22 వ తేదినుండి పార్టీ కేంద్ర కార్యదర్శివర్గం త్రిచూర్‌లో సమావేశం అవుతున్నది అన్ని వామపక్షాల ఐక్యసంఘటన మాత్రమే అచ్చితంగా కాంగ్రెసు ఓడించి, రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పరచగలదని కార్యదర్శివర్గం చేర్కొన్నది. కేరళలో కాంగ్రెసును ఓడించడంవల్ల తమ జీవితానం మెరుగుపర్చుకోవడానికి పోరాడే మిగతారాష్ట్రాల ప్రజలకు ఉత్సాహం వస్తుందని ఆ తీర్మానం వివరిస్తోంది.

కాంగ్రెస్‌తో పాటు, కాంగ్రెసేతర అభివృద్ధి నిరోధక, మతవాద కులతత్వ పార్టీలపై గట్టిదెబ్బ తీసినప్పుడే కేరళలో సుస్థిరమైన వామపక్ష ప్రజాస్వామిక ప్రభుత్వం ఏర్పరుచుకుందని తీర్మానం స్పష్టం చేస్తున్నది

అంగీకారానికిగాని రానవసరంలేదు వామపక్ష పార్టీలు ఐక్యంగా నిలబడితే కాంగ్రెసును చిత్తుగా ఓడి వగలవు.

పోటీ కమ్యూనిస్టు నాయకులు తమవైఖరిని పునరాలోచించుకోవాలని ఐక్యసంఘటనకమిటీ చేసిన విజ్ఞప్తిని కమ్యూనిస్టు పార్టీ బలపరుస్తోంది

వామపక్ష ఐక్యసంఘటనకు దూరంగావున్న ఎస్ ఎస్. పి కూడా ఐక్యసంఘటనలో చేరాలనీ, తద్వారా కాంగ్రెస్ ఓటమికి, వామపక్ష ప్రజాస్వామిక శక్తుల విజయానికి మార్గాన్ని మరింత సుగమం చేయవలసి కార్యదర్శివర్గం కోరింది.

కేరళ శాస్త్రీయకమ్యూనిస్టు సమితి కార్యవర్గం విజ్ఞప్తి

ముస్లింలీగ్, తిరుగుబాటు కాంగ్రెస్‌వాదు

(మిగతా 6 వ పేజీలో)

భారత జాతీయ విధానాలను, ప్రపంచంలో ఏశక్తీ మార్చలేదు

ముంబాయి యూనివర్సిటీలో జరిగిన భారత రిపబ్లిక్ దినోత్సవ సభలో భారతరాయబారి కౌల్ ప్రసంగం

మాస్కో, జనవరి 24 చేయలేదని భారత రాయబారి శ్రీ నెహ్రూ రూపొందించిన ప్రపంచ కౌల్ నే డిక్కడ ముంబాయి యూనివర్సిటీలో జరిగిన భారత రిపబ్లిక్ దినోత్సవ సభలో మాట్లాడుతూ అన్నారు

భారత-సోవియట్ దేశాల మధ్య స్నేహ

(మిగతా 2 వ పేజీలో)

నేలవు

జనవరి 26 రిపబ్లిక్‌దినోత్సవం రోజున మా కార్యాలయానికి నెలవు. కనుక జనవరి 27 వ తేదీ 'విశాలాంధ్ర' వెలువడదు వునర్దర్శనం జనవరి 28 న

మేనేజర్:- విశాలాంధ్ర

మదురై విద్యార్థులపై బాష్పవాయుప్రయోగం

హిందీని అధికారభాషగా గుర్తించటాన్ని నిరసిస్తూ ముద్రాసులో వేలాదివిద్యార్థుల ప్రదర్శన

మదురై, జనవరి 25

అధికారభాషగాహిందీని గుర్తిస్తున్నందుకు విరసనగా నే డిక్కడ జరిగిన విద్యార్థుల ఊరేగింపును, ప్రదర్శనలను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు ముద్రాసులో 15 వేల మంది విద్యార్థులు ప్రదర్శనలో పాల్గొన్నారు.

మదురైలో ఉత్తరమాసి వీధిలో విద్యార్థుల ఊరేగింపును చెదరగొట్టేందుకు నేటి సాయంత్రం 1 గంటకు పోలీసులు బాష్పవాయు ప్రయోగించారు

మదురై ప్రాంతంలో రేపు రిపబ్లిక్ దినోత్సవాన్ని జరిపేందుకు జిల్లా కాంగ్రెసు కమిటీ దాదుగతు తీసుకున్న కారకు విప్పు పెట్టి తగుల పెట్టారు రేపు రిపబ్లిక్ ఉత్సవాన్ని జరిపేందుకు అలంకరించబడిన పెండాలను, మూడు పైకిళ్ళతోబాటు తగులపెట్టారు.

విద్యార్థుల అరెస్టు

భారత రాజ్యాంగ చట్టంలోని అధికార భాషకు చెందిన భాగాన్ని ఎల్లిక్ పార్కులో తగులబెట్టేనందుకు మదురైలోని త్యాగరాజ ఆర్ట్సు కళాశాల విద్యార్థుల నిద్దరిని పోలీసులు అరెస్టు చేశారు.

అంతకుముందు వీరిద్దరూ త్యాగరాజ ఆర్ట్సు కళాశాల, త్యాగరాజ మోడల్ హైస్కూలు చెందిన 500 మంది విద్యార్థుల ఊరేగింపుకు నాయకత్వం వహించారు

విద్యార్థుల నిద్దరిని అరెస్టుచేసిన తర్వాత కూడా మిగుతా విద్యార్థుల ఊరేగింపు జరిపారు

ముద్రాసులో 15 వేలమంది విద్యార్థుల ప్రదర్శన

రేపటి నుండి హిందీ భాషను అధికార భాషగా ప్రవేశపెట్టటాన్ని విరసిస్తూ ముద్రాసు నగరంలోని కళాశాలల విద్యార్థులు పెద్ద ప్రదర్శన జరిపారు.

వివిధ కళాశాలలోని విద్యార్థులు నేడు క్లాసులకు హాజరు కాకుండా వల్లబాడ్జీలను ధరించి, హిందీ వ్యతిరేక వినాదాలిస్తూ ఊరేగింపులు జరిపారు. సచివాలయ కార్యాలయానికి ఊరేగింపుగా వెళ్ళేముందు మౌంటు రోడ్‌వద్ద నై పేర్ పార్కువద్ద విద్యార్థులు సమావేశమయ్యారు

రేపు రిపబ్లిక్ ఉత్సవాలకు భంగం కల్గించే ఏ విదమైన చర్యలను సహించబోమని ప్రభుత్వం ప్రకటించిన దృష్ట్యా విద్యార్థులనేడు ప్రదర్శనలు జరిపారు

దాదాపు 15 వేలమంది విద్యార్థులు నై పేర్ పార్కులో సమావేశమయ్యారు. కొన్ని హైస్కూళ్ళనుండి కూడా విద్యార్థులు ఊరేగింపుగా వచ్చి నై పేర్ పార్కులోని విద్యార్థులతో కలిశారు

హిందీ వ్యతిరేక వినాదాలుగల ప్లేకార్డులను ధరించి విద్యార్థులు ప్రదర్శన జరిపారు

'విలపిస్తున్న వనిత' చిత్రం

ఒక ప్లేకార్డుపై విలపిస్తున్న వనిత చిత్రం గీయబడింది క్రింద ఈవిధంగా వ్రాయబడింది "ఆమె దారుణ కారణమేమిటో ఆమె భర్తా?

(మిగతా 8 వ పేజీలో)

కృష్ణాజిల్లాలో కమ్యూనిస్టుపార్టీకి సర్వత్రా ఆదరాభిమానాలు

బొంబాయి మహాసభ కల్గించిన ఉత్తేజం నిధి వసూళ్ళ కార్యక్రమంలో వ్యక్తీకరణ

(విశాలాంధ్ర విశేషకరి)

విజయవాడ, జనవరి 25

బొంబాయిలో జరిగిన భారత కమ్యూనిస్టుపార్టీ సప్తమ మహాసభ నిర్ణయాలతో ప్రభావితమై ఉత్తేజం పొందిన కమ్యూనిస్టుపార్టీసభ్యులు, సానుభూతిపరులు, అభ్యుదయకర ప్రజాస్వామికవాదులు పార్టీనిధికి విరివిగా విరాళాలివ్వడానికి ముందుకు వస్తున్నారు కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి ప్రారంభించిననిధి వసూళ్ళ కార్యక్రమంలో ఎల్లెడలా ఇదే వ్యక్తమవుతున్నది

కృష్ణాజిల్లాలో బలీయమైన ప్రతిపక్షమేదన్నా నడవడానికితగినట్లు పార్టీ, ప్రజాసంస్థల నిర్మాణాన్ని పటిష్టవంతం చేసే విమిత్తం వెంటనే రు 70 వేలు పార్టీనిధికి వసూలు చేయాలని జిల్లా కమ్యూనిస్టుసమితి నిబంధనించింది.

[తికవాక్ నాయకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు, కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ దాసరి నాగభూషణరావు, జిల్లా సమితి సెక్రటేరియట్ సభ్యులు శ్రీయుతులు పాటిబండ్ల కోదండరామయ్య, చంద్రరాము లింగయ్య జె ఎస్. ఆర్. ఆంజనేయశాస్త్రిగారు పార్టీనిధి వసూళ్ళ సందర్భంలో తడిగడవ, పెనమలూరు, పునాదిపాడు, గన్నవరం, పోరంకి మొదలైన నవోట్ల పార్టీ మిత్రులను సభ్యులను కలుసుకొన్నారు చరిత్రాత్మక బొంబాయి మహాసభ నిర్ణయాలు, పార్టీ ఆర్థిక అవసరాలను వివరించగా కలుసుకొన్న కొద్దిమంది పార్టీ మిత్రులు, సభ్యులు పార్టీ చేపట్టిన నూతన కార్యక్రమాన్ని హర్షిస్తూ ఎంతో ఆదరణ భావంతో విరాళాలిచ్చారు. స్వల్పకాలంలోనే రు 6000/- ల నిధి వసూలైంది.

విరాళాల వివరాలు

ఇంతవరకు పార్టీనిధికి వచ్చిన విరాళాల వివరాలు:

1.	డాక్టర్ సి. ఎల్. రాయుడు	రు 1300/-
2.	శ్రీ కె వి. ఫలపతిరావుద్వారా	1000/-
3.	శ్రీ పిల్లలమర్రిగారి ద్వారా	2000/-
4.	శ్రీ దలసాని వ్రకాశరావుగారి ద్వారా	500/-
5.	శ్రీ బదరంవాడ కోదేశ్వరరావు	200/-
	పెనమలూరు	
6.	శ్రీ అర్వపల్లి ఆంజయ్య	100/-
7.	శ్రీ అర్వపల్లి విష్ణురావు	100/-
8	శ్రీ అర్వపల్లి కృష్ణమూర్తి	100/-
9.	శ్రీ కిలారు బాపయ్య	100/-
10.	శ్రీ పోలవరపు ఫలపతిరావు	75/-
11.	శ్రీ వెలివల సుబ్బారావు	50/-
12	శ్రీ కిలారు ధర్మయ్య	25/-
13.	శ్రీ కిలారు కోదేశ్వరరావు	50/-
14	శ్రీ గన్నె వెంకటరత్నం	75/-
15.	శ్రీ అర్వపల్లి వెంకట సుబ్బారావు	25/-
16	శ్రీ కిలారు రాధాకృష్ణ	10/-
17	శ్రీ ముప్పాళ్ళ చిన భవయ్య	100/-
18.	శ్రీ చిగురుపాటి కృష్ణయ్య	50/-
19.	శ్రీ వెలివల పూర్ణచంద్రరావు	100/-
	మొత్తం	5960/-

జిల్లాలో పార్టీ అభిమానులు, అభ్యుదయకర ప్రజాతంత్ర వాదులు ఈ విధంగా అత్యుత్సాహంతో పార్టీ నిధికి విరాళాలిస్తున్నందున, జిల్లా మొత్తంమీద రు. 70 వేలకు మించిన పార్టీ నిధిని వసూలు చేయడానికి పూర్తిగా అవకాశం కలదన్న ఆత్మవిశ్వాసం జిల్లా పార్టీ నాయకులకు, పార్టీ కార్యకర్తలకు కలుగుతున్నది.

కోయంబత్తూర్‌లో ప్రదాని శ్రీ శాస్త్రికి ఘోర సన్మానం చేస్తున్నారు.

కథ, కవిత
నవల, నాటకము
సకల సాహితీ రూపాలు
ఆర్థిక, విజ్ఞానశాస్త్ర గ్రంథాలు
మీకు తప్పక దొరికే మంచిచోటు

విశాలాంధ్ర ప్రచురణాలయం

మీ కందరికీ అందుబాటుగా
గవర్నరుపేట సెంటరులో
ఏలూరు రోడ్డుమీద
'గ్రాండ్ షోరూమ్'
ప్రారంభం
త్వరలో
??

మీ హృదయంలో చెరగని ముద్రవేసే
మహోత్తుంగ సాంఘిక చిత్రం!
వీనస్ పిక్చర్స్ సమర్పించు అశోక్ మూవీస్
సుమంగళి
నిర్మాత గోవిందరాజన్
దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు
నటులు శివాజీగణేశన్, జమున, అంజలీదేవి, ఎస్.వి.రంగారావు, ఎం.వి.రాజమ్మ

మంజీర నాదంతో ముందడుగు

శ్రీ భారతదేశ చరిత్రలో ఈ రోజు సువర్ణాక్షరాలతో
లిఖియింపబడినది. ప్రజాస్వామ్యమైన కొలది
సంవత్సరాలలోనే మనం సాధించిన విజయాలు
గర్వించదగినవి మన లక్ష్యనిర్దిష్టతై అమగమించ
వలసినమార్గ మతిదుష్కరమైనది, క్లిష్టమైనది
లక్షలాది ప్రజల అభివృద్ధితై పట్టుదలతో కష్టించి
మన లక్ష్యాలను సాధించుదాం

Panama 20

గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి 58
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ

GT (Sp) 22 TL Green Ad 12

విజయవాడ

రిపబ్లిక్ దినోత్సవం-(2)

రిపబ్లిక్‌దినోత్సవంనాడు యావన్మంది ప్రజలలో సుఖసంతోషాలు వ్యక్తమవుతూ ఉండాలి ఈ నాడందుకు విరుద్ధంగా, ప్రతి ఒక్క వ్యక్తిలోనూ ఆందోళన అసంతృప్తి వ్యక్తమౌతున్నవి

ఆహారపదార్థాలు ధరలు రోజు రోజుకూ పెరుగుతూ ఉండటం ధరలను అదుపులో పెటటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం కావటం ఇందుకు ప్రధాన కారణం.

గత పది సంవత్సరాలలో ఏనాడూ లేనంతగా ఆహార సంక్షోభాన్ని 1964 లో భారతదేశం ఎదుర్కొన్నది. ఈ కొరత ప్రకృతి విపత్తుల వల్ల తలెత్తినదికాదు కేవలం మానవ కల్పితం దొంగనిల్వదారుల అధిక లాభాపేక్ష ఇందుకు మూలకారణం.

గత నవంబరులో ఒక వారం రోజులపాటు కేరళలో తిండిగింజల కొరత మూలకంగా మొత్తం ప్రభుత్వ యంత్రాంగంఅంతా స్తంభించిపోయిన విషయాన్ని మరచిపోరాదు

ఈ అనుభవం నుండి ప్రభుత్వం ఏమైనా గుణపాఠం గ్రహించిందా ? 1965 లో తిరిగి అటి దుస్థితి ఏర్పడ కుండా చర్యలేవైనా తీసుకున్నదా ?

100 కోట్ల రూపాయల మూల ధనంతో, ఆహార కార్పొరేషన్‌ను స్థాపించటం, కేరళలోనూ, కలకత్తా నగరంలోనూ రేషనింగ్ ప్రారంభించటం మినహా ప్రభుత్వం తీసుకున్న అదనపు చర్య ఏటక్కటీ లేదు

ప్రభుత్వం టోకువ్యాపారాన్ని జాతీయం చేయాలనే కోర్కె. దేశం నలుమూలలా గత సంవత్సరం వ్యక్తమైంది ఈ చర్యను, బ్యాంకుల జాతీయంవంటి ఇతర గుత్త వ్యతిరేక చర్యలను ప్రభుత్వం చేపట్టాలని, గత సంవత్సరం దేశవ్యాపిత ఆందోళన జరిగింది

ఈ మహోద్యమాలకు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం వహించింది కాంగ్రెసు వాదులలో సైతం పెక్కుమంది, పెక్కు రాష్ట్ర కాంగ్రెసు కమిటిలు పై కోర్కెలను బలపరచాయి.

ఈ ప్రజాభిప్రాయ పరిణామాన్ని కాంగ్రెసు నాయకులు, కేంద్ర మంత్రులు గంభీర ప్రకటన లయితే చేశారు. కాని దొంగ నిల్వదారులకు వ్యతిరేకంగా, ఏ ఒకటి రెండు రాష్ట్రాలలో మినహా ప్రభుత్వం ఎట్టి చర్యలూ తీసుకోలేదు

అంతేకాదు, దొంగవ్యాపారులకూ గుత్తవ్యాపారులకూ పరోక్షంగా ప్రభుత్వం పూర్తి లొంగుబాటు ప్రదర్శిస్తున్నది

ప్రభుత్వం ఏర్పరచిన ఆహార ధాన్యాల కార్పొరేషన్ వరసగా నైతాంగం నుండి ధాన్యాన్ని సేకరిస్తుందని ఎవరైనా సహజంగా ఆశిస్తారు కాని అలా చేయటంలేదు

ధాన్య సేకరణ బాధ్యత అంతా మిల్లర్లకే ఈ కార్పొరేషన్ వదలి వేసింది. అవసరమైనవ్యక్తులు నిలవదార్లనుంచి కార్పొరేషన్ ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని మాత్రం ప్రకటించింది. ఒరిస్సాలో, ఆహార కార్పొరేషన్ ధాన్య సేకరణ చేసే ఏజంట్లుగా ధాన్య మిల్లు యజమానులనే నియమించింది

ఈ విధానంవలన, మార్కెట్లోకి వచ్చే ధాన్యంఅంతా తిరిగి మిల్లర్ల చేతులలోకి పోవటానికి మాత్రమే ప్రభుత్వం తోడ్పడు తున్నది,

1965 సంవత్సరం ప్రారంభమైందోలేదో, అప్పుడే తిండిగింజల కొరత ఏర్పడ్డవార్తలు వినవస్తున్నాయి, రాజస్థాన్, ఆస్సాంలలో ధరలు విపరీతంగా పెరిగిపోయాయి, చాకిడిపోలు ఎదుటప్రజలు గుంపులు గుంపులుగా పడి ఉంటున్నారు.

ఆంధ్రవంటి మిగులు రాష్ట్రంలో, నెల్లూరువంటి మిగులు జిల్లాలలో ధాన్యానికి కటకట ఏర్పడ్డది ధరలు తగ్గక పోగా పెరుగుతున్నాయి పొరుగు రాష్ట్రాలకు యథేచ్ఛగా ధాన్యం రవాణా కావటంవలన ఒకటి రెండు నెలలలో తిరిగి ఆంధ్రలోనే తిండిగింజలకు కటకట ఏర్పడే ప్రమాదం తొంగిచూస్తున్నది.

జిల్లాలలో ప్రభుత్వం సేకరించవలసిన కోటా పూర్తి కావడంలేదు గుంటూరు జిల్లాలో 18 వేల టన్నులు ధాన్యం సేకరించవలసి ఉండగా, ఇప్పటికి పదివేల టన్నులుకూడా వసూలుకాలేదు, ఇతర జిల్లాలోనూ ఇదే పరిస్థితి

దొంగ నిల్వదారులవల్లనే ఈ దుస్థితి ఏర్పడిందని ప్రభుత్వం బహిరంగంగా ప్రకటిస్తున్నది. ధాన్యం మిల్లర్ల అక్రమ సులభాన్ని ప్రభుత్వం ప్రదర్శిస్తున్న ఈ మెతకవైఖరిని అవకాశంగా తీసుకుని జనసంఘ్ స్వతంత్రపార్టీ తిరోగామి అభివృద్ధి నిరోధక శక్తులు, అనలు రేషనింగ్, కంట్రోళ్ళు కూడదని ఆందోళన చేస్తున్నాయి రేషనింగ్ ప్రవేశపెట్టిన ప్రాంతాలలో సైతం స్వేచ్ఛా వ్యాపారాన్ని అనుమతించాలని విజయవాడలో ముగిసిన జిల్లాసభలో తీర్మానించిన విషయం మరచిపోరాదు.

భారతదేశంలో నేడు 4 కోట్ల 30 లక్షల ప్రజలు రోజువారీ ఆదాయం 92 పైసలు మాత్రమే నూటికి 70 భాగం భారత ప్రజలు రోజుకు రూపాయికంటె ఎక్కువఖర్చు చేయగల స్థితిలోలేరు మొత్తం జాతీయ ఆదాయంలో సుమారు 25భాగాన్ని ఎగువ 10 శాతం అగ్రశ్రేణికి చెందిన పదిశాతం ధనికపరులు పొందుతున్నారు

ఈ పరిస్థితి అంతమై ధనిక దరిద్ర వ్యత్యాసాలు తగ్గి నెలకు ప్రతి ఒక్క పౌరుని ఆదాయం 20 రూపాయలకు పెరగాలంటే, నాలుగు ఆయిదు ప్రణాళికలలో అభివృద్ధి రేటు 7 శాతం ఉండాలి కాగా 6 5 శాతం అభివృద్ధిరేటును మాత్రమే లక్ష్యంగా పెట్టుకొని ప్రణాళికా సంఘం, నాలుగో ప్రణాళికకు గాను 21 వేల 6 వందల కోట్ల పరిమితిని సూచించింది

వనరులు లేవనే పేరుతో ప్రణాళికను కుదించాలని స్వతంత్రపార్టీ, జనసంఘంవంటి పార్టీలు మొదటి నుండీ ఆందోళన చేస్తున్నాయి విజయవాడలో ముగిసిన అఖిలభారత జనసంఘ్ మహాసభ, ప్రణాళిక అమలును ఇక ఆపుచేయాలని ప్రభుత్వ రంగ విస్తరణను నిరోధించాలని తీర్మానించింది

మితవాద, మతవాద అభివృద్ధి విరోధకపార్టీలు ఏ వాదనతో ప్రణాళికలను కుదించాలని ఒత్తిడి చేస్తున్నాయో అవేవాదనలను పునశ్చరణ చేస్తూ కాంగ్రెసు అధ్యక్షుడు కామరాజ్ దుర్గాపూర్ కాంగ్రెసు మహాసభ అధ్యక్షోపన్యాసంలో, నాలుగో ప్రణాళికపుదిందాలనడం అత్యంత విచారకరం, ప్రమాదకరం.

మితవాదవర్గాల ప్రాబల్యం కాంగ్రెసు నాయకత్వంలో పెరుగుతున్నదనడానికిదొకతార్కాణం

ప్రణాళిక పరిమితిని తగ్గించరాదని, వనరుల సేకరణకై బ్యాంకుల జాతీయకరణవంటి గుత్త వ్యతిరేక చర్యలు తీసుకోవాలని, ఆహార సమస్యా పరిష్కారానికి, తిండిగింజల ధరలు తగ్గించేందుకు ప్రభుత్వం దృఢమైన వైఖరిని అవలంబించాలని, దేశవ్యాపితంగా, ప్రజాతంత్ర వాదులు ఆందోళన చేయవలసియుంది ఇట్టి ఆందోళన, పోరాటాలద్వారా ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఓడించి, మితవాదంవైపు మొగ్గుతున్న ప్రభుత్వ ధోరణులను అరికట్టి, అతివాదంవైపు ప్రభుత్వ విధానాలను మార్పించేందుకు ఈ సంవత్సరంలో బ్రహ్మాండమైన పోరాటాలు నిర్వహించవలసియుంది.

అందుకు అప్పుడే సన్నాహాలు ప్రారంభమైనాయి ప్రజాపీకం, కార్మికవర్గాలు, తమతమ హక్కుల సాధనకై కదలుతున్నాయి.

తమ వేతనాలను పెంచించాలని, 8 వేలమంది చేనేతకార్మికులూ ఆహార ధాన్యాల ధరలు తగ్గించాలని పదివేల మంది ప్రజాసీకంతో 22,23తేదీలలో షోలాపూర్‌లో బ్రహ్మాండమైన ప్రదర్శనలు చేశారు, వివిధ కార్మికసంఘాల ప్రతినిధులుబొంబాయిలోనమావేశమై, బోనస్ కమిషన్‌పై యజమానులకు లొంగుబాటు ప్రదర్శిస్తున్న ప్రభుత్వ వైఖరికి విరసనగానూ, ఆహారధాన్యాల ధరలు తగ్గించుటలో ప్రభుత్వ వైఫల్యానికి విరసనగానూ, తిరిగి మహారాష్ట్ర బంద్‌కు పన్నాలాలు చేయాలని నిశ్చయించింది ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఓడించి మార్పించేందుకును, కమ్యూనిస్టుపార్టీ ఈ ఏడు తలపెట్టిన భారత్‌బంద్ ఉద్యమానికి దేశంలో అనుకూల వాతావరణం ఏర్పడుతున్నది కార్మిక, కర్షక, మధ్యతరగతి తదితర పేద ప్రజాసీకం ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఓడించి, మితవాదంవైపు మొగ్గుతున్న ప్రభుత్వ ధోరణులను అరికట్టి, అతివాదంవైపు ప్రభుత్వ విధానాలను మార్పించేందుకు ఈ సంవత్సరంలో బ్రహ్మాండమైన పోరాటాలు నిర్వహించవలసియుంది.

దేశభవిష్యత్తునంతనూ తీర్చిదిద్దవలసినవారు ప్రజానీకం. గుత్తవర్గాలకు తొంగుబాటు ప్రదర్శిస్తున్న కాంగ్రెసు ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఓడించి, మార్పించేందుకు ప్రజాపీకం, అన్నిపార్టీలకు చెందినవారు, ఏపార్టీకి చెందనివారు ఐక్యపోరాటాలు నిర్వహించడం ద్వారానే తమ చారిత్రక బాధ్యతను నిర్వహించగలరు.

ఈ చారిత్రక బాధ్యతకు ప్రజాపీకం సన్నద్ధం కావలసి ఉండగా ప్రజలు దృష్టిని ఆప్రధానమైన, చిచ్చుపెట్టకరమైన ఇతర సమస్యలవైపుకి మరల్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి

నెల నుండి దేశమంతటా హిందీ అధికార భాషగా అమలులోకి వస్తుంది జనవరికి, హిందీతోపాటు ఇంగ్లీషుకూడా దీర్ఘకాలం సహభాషగా కొనసాగుతూనే ఉంటుంది,

కాగా హిందీని దక్షిణాది ప్రజలపై బలవంతంగా రుద్దుతున్నారనే ఆందోళనను తమిళనాడులో డియంకె ప్రారంభించింది ఇందుకు స్వతంత్ర పార్టీ నాయకుడు, రాజాజీ మద్దతిస్తున్నాడు నేటి రిపబ్లిక్ దినోత్సవాన్ని సంతాప దినంగా జరపాలని డియంకె ప్రయత్నిస్తున్నది

భాషా సమస్యపై ఇటీవిభేదాలను డియంకె రెచ్చగొటటం, ఉత్తరాది, దక్షిణాది అనే వైపమస్యాసు పెంచటం, ఐక్యతా ఎజెండా ఉద్యమాన్ని వేడుచేసే ధోరణి మాత్రమే జాతీయైక్యతకు ప్రజాతంత్ర ఉద్యమ ఐక్యానికి హానికరమైది విఘాతం

డియంకె, వంటి పార్టీలు, భాషా సమస్యపై వేర్పాటు ధోరణిని ప్రచారం చేస్తుంటగా, ఉత్తరాదికి చెందిన కొందరు హిందీ దురభిమానులు, జనసంఘ్‌వంటి పార్టీలు ఇంగ్లీషును వెంటనే బహిష్కరించాలని, హిందీని అందుకు సంస్కృత భాషా ధాయిష్టమైన హిందీఅధికార భాషగా వెన్వెంటనే అమలు పరచాలని ఆందోళన చేస్తున్నారు. విజయవాడలో నమావేశమైన జనసంఘ్ మహాసభ ఇందుకుగాను దేశవ్యాపిత ఆందోళన ప్రారంభిస్తుందట

ఇట్టి హిందీ దురభిమానం, దేశ సమైక్యతకు కాక సమైక్యతా విచ్ఛిన్నతకే త్రోవతీస్తుంది డియంకె వంటి పార్టీలపేర్పాటు ధోరణులకు, ఈ వైఖరే ప్రోత్సాహమిస్తున్నదిగా

హిందీ ఏతర ప్రాంతాల ప్రజలు కోరినంతవరకూ, ఇంగ్లీషు కూడా, అఖిల భారత స్థాయిలో హిందీతో సహభాషగా ఉంటుందని మాజీప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ వాగ్దానంచేసి ఉన్నారు ఆ వాగ్దానాన్ని భారత ప్రభుత్వం అచ్చితంగా అమలు జరుపుటద్వారానే ఈ భాషా వివాదం సమరవరంగా పరిష్కారం కాగలదు కాని, ప్రధాని శాస్త్రి తదితరులు ఈ సమస్యపై అచ్చితమైన వైఖరి నవలంబించక, అస్పష్టమైన ప్రసంగాలు చేయటం కూడా, ఈ భాషావివాదం పెరిగి పెద్దది కావటానికి తోడ్పడుతున్నది

ప్రజల దృష్టిని పెద్దమార్గాన పెడుతున్న మరో అంశం అణుబాంబు తయారీ సమస్య

అణుబాంబు దేశరక్షణ కుపయోగపడే పరికరంకాదు, కేవలం మానవ వినాశనానికి తోడ్పడే సాధనం మాత్రమే. మొదటి అణుబాంబును పేల్చడంద్వారా చైనా రక్షణ శక్తి పెరిగిందేమీ లేదు. అణ్వస్త్రాలుగల అగ్రరాజ్యాలలో నేనూ చేరాను సుమా అని చెప్పుకొని బలం మాపి పేరమాడే పోటీలో చేరేందుకు మాత్రమే అది చైనాకుపయోగపడవచ్చు.

ఈ పోటీలో భారత దేశం కూడా చేరాలనటం ఆత్మ వినాశకరం మన వైదేశిక విధానానికి విరుద్ధం. ప్రజాశీకల ప్రగతికి అవరోధం అణుబాంబుల నంపూర్ణ నిషేధానికి మరింత శక్తివంతంగా కృషిచేయటం ద్వారానే, చైనా అణుబాంబు పేల్చి నందువలన ఏర్పడిన పరిస్థితిని భారత దేశం, ఎదుర్కొన గలదు

ఈ విషయం ప్రధాని శాస్త్రి స్థూలంగా పదేపదే పునరుద్ఘాటిస్తూనే ఉన్నారు కాని అదే సమయంలో అణుబాంబు తయారుచేసేనమస్య "ప్రస్తుతానికి" లేదంటూ దుర్గాపూర్ మహానభలో ప్రసంగించటంద్వారా బాంబు వాదులపట్ల మెతకతనం ప్రదర్శించి ఈ వివాదం ఇంకా కొనసాగటానికి తోడ్పడుతున్నారు.

దేశరక్షణ చట్టం క్రింద పోటి కమ్యూనిస్టుపార్టికి చెందిన సుమారు 8 వందల మందిని ప్రభుత్వం నిర్బంధించడం పౌరనత్వ హక్కులకు భంగకరం దేశరక్షణ చట్టంక్రింద అరెస్టులు మొదలైనవి ఉద్దేశింపబడ్డాయి

ఆర్థికరంగంలో నానాటి పెరుగున్న గుత్తవర్గాలకు, ఆవర్గాలకు తోడ్పడుతూ కాంగ్రెసు పెత్తందారైన ఉన్నమితవాదవర్గాలపట్టుకు, ఈ వర్గాలకు లొంగుబాటు ప్రదర్శిస్తున్న ప్రభుత్వ విధానాలకూ, వ్యతిరేకంగా ఆర్థిక రాజకీయ పోరాటాలను పెద్ద ఎత్తున నిర్వహించడం ఈ సంవత్సరంలో ప్రజాతంత్రశక్తుల కర్తవ్యమై ఉంది. ఇట్టి పోరాటాలద్వారానే, కాంగ్రెసు పెత్తుపల లోపలవున్న ప్రజాతంత్ర శక్తులమధ్య సమైక్యత ఏర్పడి జాతీయప్రజాతంత్రసంఘటన రూపొందగలదు అట్టి సంఘటన ఏర్పడినపుడే దేశ భవిష్యత్తును ఆశ్చర్యదయపరంలోతీర్చిదిద్దగల ఒక బలీయమైన సాధన భారత ప్రజలకు లభించగలదు.

అట్టి జాతీయ ప్రజాతంత్ర సంపుటన నిర్మాణానికి, అందుకు ప్రాతిపదికగా ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఓడించే దేశవ్యాపిత పోరాటాలకు పంసిద్ధ మవుదామని రిపబ్లిక్‌దినోత్సవమైన ఈనాడు ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ వహించవలసి ఉంది

ఇదే మన రిపబ్లిక్ దినోత్సవదీక్ష

రోజుకు అయిదణాలపై బ్రతికేవారి మాటేమిటి ?

కాంగ్రెసు అధ్యక్షుడు కామరాజ్ కుసూటిప్రశ్న

ప్రణాళికలను రూపొందించటంలో అత్యాశ తగదనీ, దానివలన బీదప్రజలే నష్టపడతారనీ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ బీదలమైన అనుతాపం తెలిపారు. ఈ అనుతాపం సహృదయతతో కూడుకొన్నదేనా ?

దుర్గాపూర్ కాంగ్రెసు మహానభలో జనవరి 9వ తేదీన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ ఏమనగిస్తూ ఆత్మశోధన చేసుకోవాల్సిన మేము ప్రణాళికలు రూపొందించినపుడు బీదరికాన్ని గురించి హృదయరిక చేశాము. అటువంటి ప్రణాళికల వలన నోట్ల ముప్పురం పెరుగుతుందనీ, తత్ఫలితంగా సమాజంలోని బీద, పేద తరిగిపోవటం ఎంతో బాధవహగరనీని చెప్పారు,

"నాలుగో ప్రణాళికా కాలంలో 8 వేల కోట్ల అనిసు వనులపై పోగు చేసేటందుకై ప్రయత్నిస్తుండటం మంచిదా యనే అనుమానాన్ని ఆయన 83 వ కాంగ్రెసు మహానభ అధ్యక్షోపన్యాసంలో వెలిబుచ్చారు"

దుర్గాపూర్‌లో కాంగ్రెసు అధ్యక్షులిచ్చిన వుచ్యాశ్చాల్ ఎాదూస్తాన్ ప్రెస్సు ఎత్తికపై వాక్యాలతో ప్రారంభించి ప్రకటించి అది వదువుతూ పే 'కాంగ్రెస మహాశయా: నమాజంలోని బీద పేద తరగతుల వారిని గురించి తమకేమి తెలుసు నయ్యా స్వామీ"అనే ప్రశ్న ఎవరికేశా కిదుగు టుంది.

* మన ప్రణాళికలో వదిట ఒకమనిషి ఆంటే రమారమి 4 కోట్ల 30 లక్షల మంది మనిషికి నటటు రోజూ 32 పైసలమీద బ్రతుకుతున్నారనే సంగతి శ్రీ కామరాజ్‌కు తెలుసా?

* మరో 4 30,00 000 మంది తలకు రోజుకు నగటున 42 పైసలమీద జీవిస్తున్నారని మరో 430 లక్షలమంది 61 పైసల మీద, మరో అంతమంది 69 పైసలమీద బ్రతుకు జీవిస్తున్నారని ఆయన ఎరుగుదురా?

ఆయనకు తెలియకపోతే ఓ మాట ప్రణాళిక సంఘం నాలుగో ప్రణాళికమీద తయారు చేసిన వస్తు వివియోగం ఏయే విధంగా జరుగుతుందో తెలుపుతూ లెక్కలిచ్చింది వానినో మారు చూడవలసిందని నా మనవి. జాతీయ నమూనా సర్వే వారు తయారుచేసిన సమాచారాన్నిబట్టి భారతీయ గణాంకవస్తవారు ప్రణాళికా సంఘ ఆ లెక్కల్ని తయారు చేసింది.

1960-61లో వాడకం విధాన

480 లక్షలుగా ఉనాది విధాగం	వస్తువుల శాతం	తలకు నెలవారీ వినియోగపు విలువ రూపాయల్లో
తక్కువలో తక్కువ	2 98	0,6
రెండు	4 4ం	12,6
మూడు	6 56	15,2
నాలుగు	8,61	17 9
అయిదు	7.74	20.8
ఆరు	9 00	24,8
ఏడు	10 54	28,8
ఎనిమిది	12 57	34 6
తొమ్మిది	15 69	45 1
పది	24 86	

పై పట్టిక విశ్వంగా వివరాన్ని లోతు

అధికారభాషగా హిందీతోపాటు ఇంగ్లీషు

ఇంకా చాలాకాలం ఉంటుందని, హిందీని అధికారభాషగా ప్రవేశపెట్టే సందర్భంలో కేంద్ర హోమ్ శాఖ వెల్లడి

న్యూఢిల్లీ జనవరి 24

గత 150 సంవత్సరాలుగా అధికార భాషగా ఉన్న ఇంగ్లీషు భాష సానంలో హిందీని 65 జనవరి 26 నుండి ప్రవేశ పెట్టాలని నిర్ణయించటంతోపాటు "ద్విభాషా" సూత్రాన్ని చాలకాలం పాటు కొనసాగించాలని కూడా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది

పరిపాలనా కార్యకలాపాలపై ఈ మార్పువల్ల పెద్ద ప్రభావం ఉండబోదని దేశీయాంగ మంత్రిత్వశాఖ అధికారులు చెబుతున్నారు.

కేంద్రంలో ఉపయోగించేందుకు, గత 15 సంవత్సరాలుగా హిందీ భాషను అభివృద్ధి చేయట జరిగినప్పటికీ, ఇ కా చెప్పుకో దగినంతగా ఎన్నాహక కృషి నల్పవలసి వుందని అందువల్ల ఎరిపాలనా వ వస్తలో హిందీ, ఇంగ్లీషు భాషలు రెండింటిని ఉపయోగించవలసి వుంటుందని దేశీయాంగ మంత్రిత్వశాఖ అభిప్రాయ పడుతున్నది

ఎరిపాలనా వ్యవస్థలో హిందీ భాషను ఉపయోగించే కార్యక్రమంలో 1965 జనవరి 26 ప్రారంభ దినమని దేశీయాగ మంత్రిత్వశాఖ అంటున్నది. హిందీని అధికార భాషగా గుర్తించి, గౌరవిస్తూ అందుకనుగుణంగా ప్రభుత్వ విధానంతో, రాజ్యాంగ పట్టి లో భావోద్వేవనను మార్చుటకు కార్య కలాపాలకు సాధ్యమైనంత తక్కువ ఆంతరాయం కలిగించే విధంగా హిందీని ప్రవేశ పెట్టవలసి వుందని దేశీయాగ మంత్రిత్వ శాఖ అభిప్రాయ పడుతున్నది.

హిందీని అధికార భాషగా ప్రకటిస్తున్న ఈ సందర్భంలో ఎట్టి ఉత్పాతానూ అధికార యుత గా జరగటానికి ఏర్పాట్లుచేయబడలేదు. అయితే హిందీ సలహాసమితి ఏసాయి చేసిన విధంగా జనవరి 27 వ ఒక సబ్కమిటీని వేసి పంపించాలని నిర్ణయించటం జరిగింది.

రివిజిక్ దినోత్సవంనాడు కొన్ని చట్టాలను హిందీలో ప్రచురించేందుకు కేంద్ర న్యాయ శాఖామంత్రి ఏర్పాట్లు చేస్తున్నాడు.

రిపబ్లిక్ దినాన దేశీయాంగ మంత్రి శ్రీ జి ఎల్ నందా దేశానికిచ్చే సందేశంలో అధికార భాషగా హిందీని నిర్వహించడం వల్ల వచ్చే పరిణామాలను వివరిస్తూ ప్రసంగిస్తారని భావించబడుతున్నది.

హిందీమాట్లాడే ప్రాంతాలు ఈ మార్పుకు సన్నిద్ధమయేంతవరకు హిందీతోపాటు ఇంగ్లీషు భాషను వరిపాలనా వ్యవస్థలో ఉపయోగించడం వలన కలిగే ప్రయోజనాలను వివరించడం ప్రసంగంలో ఏకైక ముఖ్యాంశమని వెల్లడించగలరని తెలుస్తున్నది

వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సంప్రదించిన అనంతరం కేంద్రప్రభుత్వం అధికార భాష విషయమై కొన్ని నిర్ణయాలు చేసి, మంత్రిత్వశాఖలకు తెలియజేయటం జరుగుతుంది

ఈ నిర్ణయాల వనులరించి, కేంద్ర ప్రభుత్వానికి హిందీ భావలోవచ్చే లేఖలకు జవాబులు పాధ్యమైనంతవరకు హిందీలోనూ ఇంగ్లీషులోనూ వచ్చినవానికి ఇంగ్లీషులోనూ వ్రాయవలసి వుంటుంది.

ముఖ్యమైన పత్యుత్తరాలను, ఉత్తర్వులు రాష్ట్ర ప్రభుత్వాలకు హిందీ, ఇంగ్లీషులలలో పంపబడతాయి.

ఎరిపాలన వ్యవస్థలో హిందీ భాషను ఉపయోగించే కార్యక్రమంలో 1965 జనవరి 26 ప్రారంభ దినమని దేశీయాగ మంత్రిత్వశాఖ అంటున్నది. హిందీని అధికార భాషగా గుర్తించి, గౌరవిస్తూ అందుకనుగుణంగా ప్రభుత్వ విధానంతో, రాజ్యాంగ పట్టి లో భావోద్వేవనను మార్చుటకు కార్య కలాపాలకు సాధ్యమైనంత తక్కువ ఆంతరాయం కలిగించే విధంగా హిందీని ప్రవేశ పెట్టవలసి వుందని దేశీయాగ మంత్రిత్వ శాఖ అభిప్రాయ పడుతున్నది.

హిందీని అధికార భాషగా ప్రకటిస్తున్న ఈ సందర్భంలో ఎట్టి ఉత్పాతానూ అధికార యుత గా జరగటానికి ఏర్పాట్లుచేయబడలేదు. అయితే హిందీ సలహాసమితి ఏసాయి చేసిన విధంగా జనవరి 27 వ ఒక సబ్కమిటీని వేసి పంపించాలని నిర్ణయించటం జరిగింది.

రివిజిక్ దినోత్సవంనాడు కొన్ని చట్టాలను హిందీలో ప్రచురించేందుకు కేంద్ర న్యాయ శాఖామంత్రి ఏర్పాట్లు చేస్తున్నాడు.

రిపబ్లిక్ దినాన దేశీయాంగ మంత్రి శ్రీ జి ఎల్ నందా దేశానికిచ్చే సందేశంలో అధికార భాషగా హిందీని నిర్వహించడం వల్ల వచ్చే పరిణామాలను వివరిస్తూ ప్రసంగిస్తారని భావించబడుతున్నది.

హిందీమాట్లాడే ప్రాంతాలు ఈ మార్పుకు సన్నిద్ధమయేంతవరకు హిందీతోపాటు ఇంగ్లీషు భాషను వరిపాలనా వ్యవస్థలో ఉపయోగించడం వలన కలిగే ప్రయోజనాలను వివరించడం ప్రసంగంలో ఏకైక ముఖ్యాంశమని వెల్లడించగలరని తెలుస్తున్నది

వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సంప్రదించిన అనంతరం కేంద్రప్రభుత్వం అధికార భాష విషయమై కొన్ని నిర్ణయాలు చేసి, మంత్రిత్వశాఖలకు తెలియజేయటం జరుగుతుంది

ఈ నిర్ణయాల వనులరించి, కేంద్ర ప్రభుత్వానికి హిందీ భావలోవచ్చే లేఖలకు జవాబులు పాధ్యమైనంతవరకు హిందీలోనూ ఇంగ్లీషులోనూ వచ్చినవానికి ఇంగ్లీషులోనూ వ్రాయవలసి వుంటుంది.

ముఖ్యమైన పత్యుత్తరాలను, ఉత్తర్వులు రాష్ట్ర ప్రభుత్వాలకు హిందీ, ఇంగ్లీషులలలో పంపబడతాయి.

మాస్కోలో రిపబ్లిక్ దినోత్సవం

(1 పేజీ తరువాయి)

సంబంధాలను మరింత దృఢతరం చేయాలని సభలో వక్తలు ఉద్బోధించారు. పాటలు, నృత్యాలతో పర జాప్రభవంగా జరిగింది

దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూ ప్రాణా ర్పించిన అమర వీరులకు జోహారు లర్పించే గేయాన్ని, ఇద్దరు భారతీయ విద్యార్థులు ఒక రష్యన్ విద్యార్థిని, ఓల్గా మాల్చనోవా కలిసి గానం చేశారు. ఓల్గా భారతీయ వనితవలె చీర ధరించింది. ఆమె భారతదేశంలోని ఏ ఉత్తమ గాయనీ, గాయకులకు తీసిపోని విధంగా అతిశయోక్తి, నహజంగా, స్వరమాధుర్యాన్ని ప్రభుత్వ విధానంతో, రాజ్యాంగ పట్టి లో భావోద్వేవనను మార్చుటకు కార్య కలాపాలకు సాధ్యమైనంత తక్కువ ఆంతరాయం కలిగించే విధంగా హిందీని ప్రవేశ పెట్టవలసి వుందని దేశీయాగ మంత్రిత్వ శాఖ అభిప్రాయ పడుతున్నది.

హిందీని అధికార భాషగా ప్రకటిస్తున్న ఈ సందర్భంలో ఎట్టి ఉత్పాతానూ అధికార యుత గా జరగటానికి ఏర్పాట్లుచేయబడలేదు. అయితే హిందీ సలహాసమితి ఏసాయి చేసిన విధంగా జనవరి 27 వ ఒక సబ్కమిటీని వేసి పంపించాలని నిర్ణయించటం జరిగింది.

రివిజిక్ దినోత్సవంనాడు కొన్ని చట్టాలను హిందీలో ప్రచురించేందుకు కేంద్ర న్యాయ శాఖామంత్రి ఏర్పాట్లు చేస్తున్నాడు.

రిపబ్లిక్ దినాన దేశీయాంగ మంత్రి శ్రీ జి ఎల్ నందా దేశానికిచ్చే సందేశంలో అధికార భాషగా హిందీని నిర్వహించడం వల్ల వచ్చే పరిణామాలను వివరిస్తూ ప్రసంగిస్తారని భావించబడుతున్నది.

హిందీమాట్లాడే ప్రాంతాలు ఈ మార్పుకు సన్నిద్ధమయేంతవరకు హిందీతోపాటు ఇంగ్లీషు భాషను వరిపాలనా వ్యవస్థలో ఉపయోగించడం వలన కలిగే ప్రయోజనాలను వివరించడం ప్రసంగంలో ఏకైక ముఖ్యాంశమని వెల్లడించగలరని తెలుస్తున్నది

వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సంప్రదించిన అనంతరం కేంద్రప్రభుత్వం అధికార భాష విషయమై కొన్ని నిర్ణయాలు చేసి, మంత్రిత్వశాఖలకు తెలియజేయటం జరుగుతుంది

ఈ నిర్ణయాల వనులరించి, కేంద్ర ప్రభుత్వానికి హిందీ భావలోవచ్చే లేఖలకు జవాబులు పాధ్యమైనంతవరకు హిందీలోనూ ఇంగ్లీషులోనూ వచ్చినవానికి ఇంగ్లీషులోనూ వ్రాయవలసి వుంటుంది.

ముఖ్యమైన పత్యుత్తరాలను, ఉత్తర్వులు రాష్ట్ర ప్రభుత్వాలకు హిందీ, ఇంగ్లీషులలలో పంపబడతాయి.

ఉగాది కానుకగా 60 వేల సభ్యత్వం

ప్రదేశ్ యువజన సమాఖ్య కార్యవర్గ నిర్ణయం

గుంటూరు, జనవరి 25

మార్చి నెలాఖరులోగా 60 వేల సభ్యత్వాన్ని చేర్పించాలని, 1000 గ్రామశాఖలను, 100 తాలూకాసంఘాలను ఏర్పాటుచేయాలని యువజన పత్రికకు ప్రస్తుతమున్న చందాదారులనుగాక అదనంగా 1300 మంది చందాదారులను, చేర్చాలనీ విడి ఆమ్మకాలను పెంచాలనీ, నిన్నసాయింత్రం ఇక్కడ సమావేశమైన ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య కార్యవర్గ సభ్యులు నిర్ణయం తీసుకున్నారు.

నూతన సంవత్సరంలో తొలిసారిగా నిన్న ఇక్కడ ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య కార్యవర్గ సభ్యుల, ముఖ్య కార్యకర్తలు ఆత్యుత్సాహ వాతావరణంలో సమావేశమయ్యారు.

మార్చి నెలాఖరులోగా రాష్ట్ర వ్యాపితంగా 60 వేల మంది యువకులను యువజన సమాఖ్యలో సభ్యులుగా చేర్పించాలని 1000 గ్రామ శాఖలను, 100 తాలూకా కమిటీలను ఏర్పాటు చేయాలని ప్రస్తుతమున్న చందాదారులకు అదనంగా 1300 మంది చందాదారులను చేర్చాలనీ విడి అమ్మకాలను పెంచాలనీ, వివిధ జిల్లాల నుండి వచ్చిన కార్యవర్గ సభ్యుల రిపోర్టును విన్నమీదట కార్యవరం నిర్ణయించింది

మే మొదటి వారంలోగా వివిధ జిల్లాల మహానభలను, ఉత్సవాలను, రాష్ట్ర మహానభను జరపాలని రాష్ట్ర కార్యవర్గం తీర్మానించింది.

నిరుద్యోగం - ఆహారసమస్య

దేశం నేడు తీవ్రంగా ఆహార క్లిష్టతను, నిరుద్యోగ సమస్యను ఎదుర్కొంటున్నది ఈ సమస్యలపై యువకుల నందరినీ సమీకరించాలని కార్యవర్గం తీర్మానించింది. ఈ సమస్యల పరిష్కారానికి నిర్దిష్టమైనకార్యక్రమాన్ని చేపట్టేలాగా ఈ సమస్యల తీవ్రతనుగురించి యువకులలో ప్రచారంసాగించాలని కార్యవర్గం అభిప్రాయపడింది.

ఇతర తీర్మానాలు

ధరలు మిన్నుముట్టుతున్న ఈతరుణంలో, ఆహారధాన్యాలకోసం ప్రజలుదానాశ్యాయులకు గురౌతున్న ఈ సమయంలో చౌకడిపోలను రద్దుచేస్తామని రాష్ట్ర ఆహారశాఖామంత్రి శ్ర

వర్ష ప్రత్యేక:

బడా వ్యాపారస్తులు విరజిమ్మే చీకటి సొమ్మును ముట్టని అధికారులు ఎంతమంది ఉన్నారు?

అధికారులను బుట్టలో వేసుకోకుండా కల్తీవ్యాపారస్తులు ఇంత విచ్చలవిడిగా వ్యవహరించగలరా?

19వ శతాబ్దిలో మహిళాభ్యుదయంలో కల్తీ పదార్థాలను అమ్మేవారిని బట్టలిప్పి వీధుల్లో ప్రదర్శించాలని ఒక ప్రముఖ మహిళ ప్రతిపాదించారట. ఆ తరువాత ఆ శిక్షకు బదులు జరిమానా విధించడం ప్రారంభమయింది. ఇప్పుడు ఆ జరిమానాలు కూడా ఎత్తివేసి, కల్తీ వ్యాపారులకు ఏడాది జైలుశిక్ష విధించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈ మార్పులన్నీ కల్తీ వ్యాపారులు ప్రజలకు చేస్తున్న అపకారాన్ని బట్టి ఏర్పడ్డాయి. ఈ కల్తీ వ్యాపారులు ఎంత ఘోరమైన నేరాలు చేస్తున్నారో ఈ మధ్య ఒక ఉదంతం వల్ల వెల్లడయింది.

ఢిల్లీలో ఒక ప్రముఖ వ్యాపారి ఇంట్లో ఒక పెళ్ళి జరుగుతోంది. ఆ పెళ్ళికి ఆ ఇంటి యజమాని ఒక ట్రక్కు నిండా స్వీట్లు పంపించాడు. ఆ స్వీట్లు తిన్న వారందరూ ఒకరి తరువాత ఒకరు వాంతులు చేసుకోవడం ప్రారంభించారు. ఆ స్వీట్లలో విషం కలిసి ఉన్నదని అనుమానించి, వాటిని పరీక్షించగా, అవి కల్తీ నెయ్యితో చేసినవని తేలింది. ఆ వ్యాపారి ఇంట్లో జరిపిన సోదాలలో కల్తీ నెయ్యి తయారు చేసే పరికరాలు, ముడి సరుకులు లభించాయి. ఆ వ్యాపారి ఇంట్లో ఒక ట్రక్కు నిండా కల్తీ నెయ్యి ఉన్నదని తేలింది

రేడియో
బుధవారం, జనవరి 27
వ.ఈ 1888 ★ మాసు 7

విజయవాడ
357.1 మీ (840 కి.హె.)

ఉదయం: వందేమాతరం: 6-30 భక్తి రంజని: 6-40 ఆం.వా: 6-45 భక్తిరంజని: సుదర్శనాష్టకం: 6-55 మాట్రిమొక్రాపీ ఆంధ్రమహాభారతం: 7-00 శె.వా: 7-15 పంచ్ రంగం: 7-30 వీణ: 7-45 వయొలిన్: 8-00 ఆం.వా: 8-15 లలితసంగీతం: 8-30 డి. సీతాలక్ష్మి: 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మిక లోకం: 1-00 హైదరాబాదు కేంద్రం: 1-30 లలితసంగీతం: 1-40 హిం.వా: 1-50 శె.వా: 2-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు: 6-05 ప్రాం.వా: 6-15 ప్రస్తుతాంశం: హైదరాబాదు కేంద్రం: 6-20 గ్రామస్థులకు: 7-00 శె.వా: 7-15 గ్రామస్థులకు: 7-30 సరసవినోదిని. 7-45 పుదుపోత్తమ (హిందీనాటిక) రచన: వి. భంభతిరావు. 8-00 దైవసనం (నాటిక) రచన: భమిడిపాటి రాధాకృష్ణ: 8 30 ధ్వనులలో: 8-55 ప్రస్తుతాంశం 9-00 ఆం. వా: 9-15 అంగ్లమునకు: 9-25 విరామ సంగీతం: 9-30 ఏల్.వి.సంగీతం: 9-45 లలితసంగీతం: 10-00 అంధ్రుల సత్యనారాయణమూర్తి: 10-30 ఆం. వా: 10-55 ప్రసార సమాప్తి. జనగణమన.

హైదరాబాద్ - ఎ
405.4 మీ (740 కి.హె.)

ఉదయం: 6-30 వందేమాతరం: సుప్రభాతం. కార్యక్రమవివరణ: 6-40 ఆం. వా. 6-45 భక్తిరంజని: సుదర్శనాష్టకం: 6-55 మాట్రిమొక్రాపీ ఆంధ్రమహాభారతం: 7-00 శె. వా: 7-15 పంకీర్తనం: 7-30 వీణ: 7-45 వయొలిన్: 8-00 ఆం. వా: 8-15 లలితసంగీతం: 8-30 డి. సీతాలక్ష్మి: 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 11-45 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ): 12-15 హైదరాబాదు కేంద్రం: 12-30 వివిధ వలె: 1-00 మహిళాసమాజం: 1-30 సుమతీ మహాబుక్కర్: 1-40 హిం.వా: 1-50 శె. వా: 2-00 కన్నడ శ్రోతలకు: 2-10 ఉ. వా: 2-20 నుండి సంగీతం: 2-30 ప్రసార సమాప్తి:

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు: 6-05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశం: హైదరాబాదు కేంద్రం వలె: 7-00 శె. వా: 7-15 హైదరాబాదు వలె: 7-30 చిత్రకథాదంభం: 8-00 వి. రిలే: 8-30 ధ్వని రిలే. 8-55 ప్రస్తుతాంశం: 9-00 ఆం. వా: 9-15 ఉ. వా: 9-30 ప్రకటింపబడును: 9-45 రూపకం (ఉర్దూ). 10-15 వయొలిన్: 10-30 ఆం. వా: 10-55 ప్రసార సమాప్తి - జనగణమన.

హైదరాబాద్ - బి
కడప
265.1 మీ (1130 కి.హె.)
విశాఖపట్నం
322.6 మీ (930 కి.హె.)
సాయంత్రం 6-00 నుండి రాత్రి 8-30 వరకు

89 42 మీ (3355 కి.హె.)
(హైదరాబాద్ మాత్రమే)
ఉదయం: 8-30 హైదరాబాదు వలె: 7-45 సమాప్తి.
60.12 మీ (4990 కి.హె.)
8-00 హైదరాబాదు ఎ వలె: 9-00 సమాప్తి.
42.02 మీ (7140 కి.హె.)
(హైదరాబాద్ మాత్రమే)
మధ్యాహ్నం: 11-45 టి. శ్రీ పద్మనాభం: 12-30 హైదరాబాదు ఎ వలె: 1-30 వీణ: 1-40 హైదరాబాదు ఎ. వలె: 2-01 వీణ: 2-30 సమాప్తి

సాయంత్రం: 6-00 హైదరాబాదు ఎ వలె: 6-20 గ్రామస్థులకు: 7-00 శె వా: 7-15 గ్రామస్థులకు: 7-30 హైదరాబాదు ఎ.వలె: 8-15 విజయభాస్కర్ టి. శ్రీ. పద్మనాభన్: 8-55 హైదరాబాదు ఎ. వలె: 9-15 చెన్నకోత్తగవర్తులు: 9-30 హైదరాబాదు ఎ. వలె: 9-45 డి. సీతాలక్ష్మి: 10-30 హైదరాబాదు ఎ, వలె: 10-55 సమాప్తి జన గణ మన.

మద్రాస్ - బి
211.3 మీ (1420 కి.హె.)
40 98 మీ (4920 కి.హె.)
ఉదయం: వందేమాతరం: 6-40 ఆం. వా: 6-45 మ. ఎ. వలె: 7-00 శె.-వా: 7-15 బాద్మగోష్ఠి: 7-30 మ.ఎ.వలె: 8-00 ఆం. వా: 8-15 ప్రసార సమాప్తి.

211 3 మీ (1420 కి.హె.)
41.90 మీ (7160 కి.హె.)
మధ్యాహ్నం: 12-00 కార్మిక లోకం: 12-30 మ. ఎ. వలె: 1-00 కదంబం: 1-30 ఆం. వా: 1-40 గీతమంజరి: 1-50 శె. వా: 2-00 మధురగీంబు: 2-10 మ. ఎ. వలె 2-40 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-30 పాశ్చాత్య సంగీతం: 6-00 ఆం వా 6-05 మ.ఎ.వలె: 6-20 వాతావరణ సూచన. స్థానిక ప్రకటనలు: వాణిజ్య వార్తలు (ఆంగ్లం): 6-30 కార్యక్రమ వివరణ: (తమిళం) 6-35 వీణ: 7-00 శె. వా. 7-15 చిత్రగానం: 7-30 శ్లోకాలై గంగాధరన్: 7-45 లంచగొండితనం ప్రోత్సహించే శ్రుతి (ప్రసంగం): 7-50 శ్రోతల వరివర్తనం: 8-00 వార్తలు: 8-30 మ. ఎ. వలె: 8-55 ప్రస్తుతాంశం: 9-00 ఆం. వా: 9-15 అంగ్లమునకు: 9-30 ఆంగ్లప్రవచనం: 9-45 పాశ్చాత్య సంగీతం: 10-30 ఆం. వా: 10-35 ప్రసార సమాప్తి - జనగణమన.

గుంటూరుజిల్లా దేవరపల్లిలో మోళ్ళ గుంట వాస్తవ్యులు శ్రీ ఎమ్. నాగరాజారావు మృతికి రేవల్లె తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యవర్గం సంతాపాన్ని, వారికుటుంబానికి పానుభూతిని తెలియజేసింది.

రైతాంగంపై అపరాధపు వడ్డిని ప్రభుత్వంవిధించరాదు

బకాయిల వసూళ్లలో విచక్షణ, వెసులుబాటు చూపాలని కర్నూలుజిల్లా కమ్యూనిస్టుపార్టీ విజ్ఞప్తి

కర్నూలు, జనవరి 23

లోగడ అవాంతర పరిస్థితుల కారణంగా వసూలుగాక మిగిలియున్న ప్రభుత్వ ఋణం బకాయిలపై దూపాయికి నైసవంతున అపరాధపు వడ్డిని రైతాంగంపై విధించరాదు అన్యాయమని విమర్శిస్తూ కర్నూలు జిల్లా కమ్యూనిస్టునమితి కార్యవర్గం తీర్మానించింది. రైతుల నుండి తక్షవసూళ్ళను చేయడంలో విచక్షణచూపాలని కోరింది

కర్నూలుజిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం కర్నూలు పట్టణంలో 16, 17, 18 శేదీల్లో జరిగింది. సమావేశానికి శ్రీ తుపాకుల బనవయ్యగారు అధ్యక్షత వహించారు.

ఈ సమావేశానికి రాష్ట్రసమితి కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీ రాజబహదూర్‌గౌడ్ హాజరై కమ్యూనిస్టుపార్టీ ఏడవ మహాసభ నిర్ణయాలు, రాష్ట్రకార్యవర్గ తీర్మానాలు, శేరళ ఎన్నికలను గురించి వివరించారు.

గదర్ విప్లవకారులందరి జాతీయ స్వాతంత్ర్యోద్యమములో పాల్గొన్న విప్లవకారులు ఆంధ్రదేశంలోని ప్రభుత్వ సంపనంస్కృతి అయిన శ్రీ దర్బి వెంచయ్యగారి మరణానికి తమ సంతాపాన్ని తెలియజేస్తూకార్యవర్గంవారు తీర్మానించారు.

వివిధ తాలూకాల్లో పార్టీ నిర్మాణ పరిస్థితి, ప్రజాకార్యక్రమాల పరి స్థితి గురించి ప్రత్యేకంగా పార్టీ నిర్మాణము, ప్రజాసంఘాలు, పార్టీనిధి వసూళ్ళ మున్నగు అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు.

మార్చి నెలాఖరుకు 5000 రైతుసంఘ సభ్యత్వము, 300 పార్టీ సభ్యత్వము కొత్తగా చేర్పించాలనీ, రూ 15 000 ల పార్టీ నిధిని వసూలు చేయ్యాలనీ నిర్ణయాలు తీసుకోవడినవి

బకాయిల వసూళ్ళను గురించిన తీర్మానంలో ఇలా వుంది:

"జిల్లా వ్యాపితంగా భూమి శిస్తు, ప్రభుత్వ ఋణాల బకాయిలు, దాదాపు 80 లక్షల దాకా వున్నవి. కొన్నేండ్లనుండి అతివృష్టి అనావృష్టుల వల్ల పంటలు దెబ్బతింటూవుండడంవల్లనూ భూమి శిస్తు, నీటి తీరువాలను ఈ కాలంలో ప్రభుత్వం వివరీతంగా పెంచివేసినందువల్లనూ ఈ ఋణాలు ఈ విధంగా పేరుకొనిపోయినవి.

ఈ సంవత్సరం కూడా జిల్లా అంతటా వరి పంట తగ్గిపోయింది. మెట్టపంటలు దెబ్బతిన్నవి. ఈ విధంగా రైతాంగం ఆర్థికంగా క్లిష్టదశలో వున్న సమయంలోనే పేరుకొనిపోయిన ఈ బకాయిలకాలను ఓకేదపా విరుద్ధంగా వసూలు చెయ్యాలని పీటిపై డబ్బు 18 నయాపైసా వంటున ఆపరాధపు వడ్డిని కూడ నిర్దాక్షిణ్యంగా వసూలు చెయ్యాలనీ, ప్రభుత్వం భావించడం దారి ఆన్యాయం.

రైతాంగంపై ఆపరాధపు వడీఅను మాసీ చెయ్యాలనీ శిస్తు వసూళ్ళ సందర్భములో తీవ్ర నిర్బంధ పర్యంతి పూనుకోకుండా విద్య ఋణాలతో కొంత వెసులుబాటు కల్పించాలనీ, ఈ కమిటీ ప్రభుత్వాన్ని కోరుతూ వుంది.

పోటీపార్టీవారి నిర్బంధం అక్రమమని ఖండన

ఆత్యవసర పరిస్థితి పేరట దేశరక్షణ నిధులనుకూడి ప్రభుత్వం పోటీ కమ్యూనిస్టు పార్టీ నాయకులను మూక ఉమ్మడిగా అరెస్టు చెయ్యడంవల్ల కమిటీ తన తీవ్ర విభేదనను తెలియజేస్తూ ఇలా తీర్మానించింది:

"దేశ భద్రతకు భంగం కలిగే విధంగా పోటీపార్టీ కార్యకలాపాలు వున్నట్లు ప్రభుత్వ దగ్గర నమ్మకమైన సమాచారమే వుంటేవారిపై కోర్టులో కేసులు పెట్టి విచారించవచ్చు. ఆ విధంగా కాకుండా వారిని ఏలాటి విచారణ లేకుండా నిర్బంధించటం ప్రజా స్వామ్య హక్కులకు విఘాతం కల్పించడమే అవుతుంది. ప్రభుత్వం ఎన్ని కారణాలు చెప్పినా ఒక ప్రతిపక్ష పార్టీని శేరళలో ఎన్నికలు జరుగుతున్న సందర్భంలో నిర్బంధించడం అన్యాయం. నానాటికి అటంకాలు అధికమౌతున్న ఆపార సమస్యను ప్రజా ఉద్యమం పరిష్కరించలేకపోగా వుంది. అన్నార్తులపై కాల్పులు సాగించటమూ, ప్రజా సమస్యలపై దేశ వ్యాపితంగా నడుస్తున్న ఉద్యమాల పందర్భంలో మరికొన్ని ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలను విస్కారణంగా అరెస్టులు జరిగినవి. ఇటువంటి చర్యలవల్ల ఈ ఆరెస్టులు జరిగినవి. ఇటువంటి చర్యలవల్ల ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని తృణీకరించినదనీ, వారందరినీ తక్షణమే విడుదలచేయవలెనని, కార్యవర్గం ప్రభుత్వాన్ని డిమాండు చేసింది.

వారి విడుదలకై శిల్లాలో ముఖ్యమైన కేంద్రములలో బహిరంగ సభలు జరిపినవలెనని కార్యవర్గం తీర్మానించినది కూడ.

బొంబాయిలో జరిగిన అఖిలభారత సమ్మేళన వివరములను తెలియజేయుటకు, జిల్లా సమితి సమావేశాన్ని జనవరినెల 30, 31 శేదీలలో సత్యవాడు తాలూకాకారదయ్యాపాలెం గ్రామంలో జరుపుటకు తీర్మానించారు.

విశాలాంధ్ర దినపత్రిక పబ్లిసిటీలేన్ వెంచుటకు, ఆదనంగా తిరుమల, దేశీయుట్టు, పుంగనూరు, వరదయ్యపాలెం వట్టణములలో ఏజెన్సీలను ఏర్పరచుటకు తీర్మానించారు.

బోధన్‌లో కాగితం పరిశ్రమ ఏర్పాటు

ముఖ్యమంత్రి ప్రసంగానికి జిల్లాకమ్యూనిస్టుపార్టీ హర్షం

బోధన్, జనవరి 24

నిజామాబాద్‌జిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం ఈనెల 16,17వ శేదీలలో శ్రీ కొర్ర పాటి పాండయ్యగారి అధ్యక్షతను బోధన్‌లో జరిగింది. సమావేశానికి ప్రదేశ్ కమ్యూనిస్టుపారీ నాయకులు శ్రీ తురిమళ్ల గోవిందయ్యగారు హాజరయ్యారు. జిల్లా కమ్యూనిస్టు పార్టీ అర్గనైజేషన్ గురించి జిల్లా కమ్యూనిస్టు కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ వేమూరి బాలయ్యగారుమాట్లాడారు. ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గ నిర్ణయాలను గురించి బొంబాయి మహాసభను గురించి శ్రీగోవిందయ్యగారు వివరించారు. పార్టీ నిధి రైతుసంఘ సభ్యత్వం భవిష్యత్ కార్యక్రమం గురించి తర్వాత నిర్ణయాలు తీసుకొన్నారు.

బోధన్‌లో కాగితం పరిశ్రమ నిర్మించడానికి అనువైన ప్రదేశములో బోధన్ కాగితం ఫ్యాక్టరీ నిర్మించడానికి ప్రభుత్వం అధిక మైన ఆర్థనలో వుందనీ, పెట్టుబడి వనరులు చేకూరగానే పరిశ్రమను నిర్మించ గలమనీ దినెంబరులో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారు బోధన్ బహిరంగసభలో వాగ్దానం చేసినందుకు సమితి హర్షం ప్రకటించింది. జాగులేకుండా వెంటనే బోధన్‌లో కాగితం ఫ్యాక్టరీ నిర్మాణానికి పూనుకోవలసినదిగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను కోరుతూ తీర్మానించింది.

"ప్రభుత్వపు భూములను అనేక సంవత్సరాలనుండి సాగుచేస్తున్న పేద ప్రజలపై కాలాపులు విధిస్తూ ఇబ్బందులు కలుగజేస్తున్నారు. ఇట్టి కాలాన్లు దేశాభివృద్ధికి తోడ్పడు శాలవని దేశంలో ఆహార కొరత ఏకొంత మేమీ వృద్ధి కాకుండా వంటలు పండించి ఉత్పత్తిని పెంచేందుకు ప్రభుత్వం పూనుకోవాలి ఆహారోత్పత్తికి తోడ్పడుతున్న బంజరుసాగుదార్లపై విధించిన కాలాన్లు రద్దుచేయాలి. అలాగే సాగుబడిదారులందరకు పట్టాలుకూడా మంజూరుచేయాలి" అని సమితి విజ్ఞప్తి చేసింది.

గ్రామాలలోను, పట్టణాలలోను ప్రభుత్వపు భూములలో అనేక సంవత్సరాలుగా కొద్దిపాటి గుడిసెలను నిర్మించుకొని పేద ప్రజలు కాపురము ఉన్నారు. ఇట్టివారికి వెంటనే ఇళ్ళను జాగా మంజూరు చేయించాలని కోరారు.

దేశ వ్యాపితంగా ఆరెస్టు చేయబడిన పోటీ కమ్యూనిస్టులను వెంటనే విడుదలచేయాలని, రక్షణ చట్టాన్ని రద్దుచేయాలని, ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

బోధన్‌లో కాగితం పరిశ్రమ నిర్మించుటానికి ప్రభుత్వం అధిక మైన ఆర్థనలో వుందనీ, పెట్టుబడి వనరులు చేకూరగానే పరిశ్రమను నిర్మించ గలమనీ దినెంబరులో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారు బోధన్ బహిరంగసభలో వాగ్దానం చేసినందుకు సమితి హర్షం ప్రకటించింది. జాగులేకుండా వెంటనే బోధన్‌లో కాగితం ఫ్యాక్టరీ నిర్మాణానికి పూనుకోవలసినదిగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను కోరుతూ తీర్మానించింది.

ఆహార కార్పొరేషన్‌ను స్థాపించినంత మాత్రాన అంతా అయిపోయినట్లుకాదు

నిర్ణీతధరకు ధాన్య సేకరణకు తానేపూనుకోవాలని ప్రభుత్వానికికడపజిల్లాకమ్యూనిస్టుపార్టీ హెచ్చరిక

కడప, జనవరి 23

ఆహార సమస్యను పరిష్కరించి ధరల ప్రభుత్వం ఆహార కార్పొరేషన్ స్థాపనతో ప్రజల తృప్తి చెందడానికి వీలు లేదనీ, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు కావలసినంత ధాన్యాన్ని సేకరించినపుడే ఈ సమస్యను ఎదుర్కొనడానికి వీలుంటుందని కడపజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గం అభిప్రాయ పడింది. ధాన్యసేకరణకు ధాన్యాన్ని విక్రయ చేయడానికి ప్రభుత్వం ఇంతవరకు చేసిన ఏర్పాట్లు ఏమాత్రం ఆశాజనకంగా లేవని, ప్రజల వేటు వ్యాపారంమీద ప్రభుత్వంయొక్క ఆదుపు లేదనీ, ఇవన్నీ తుదకు ఆహార సమస్య ఎటుమిండడానికే దారి తీస్తాయని కార్యవర్గం హెచ్చరించింది.

కడపజిల్లా కమ్యూనిస్టుసమితి కార్యవర్గ సమావేశం ఈనెల 17,18 శేదీలలో కడపలో శ్రీ ఆర్. రామచంద్రారెడ్డిగారి అధ్యక్షతను జరిగింది. శ్రీ గజ్జల పుల్లారెడ్డిగారు ప్రదేశ్ సమితి కార్యవర్గ నిర్ణయాలను వివరించారు. పార్టీసభ్యత్వ పునరుద్ధరణ, క్రొత్త సభ్యులను చేర్చుకోవడము, పార్టీనిధి వసూళ్ళు, ప్రజా సంఘాల సభ్యత్వము ఈ త్రివిధ కర్తవ్యాలను మూర్తి ఆఖరులోగా ఎట్టి శిథిలాలలో నూ పూర్తి చేయాలని కార్యవర్గం ప్రవాహంగా నిర్ణయించిందని శ్రీ పుల్లారెడ్డిగారు చెప్పారు.

జిల్లాలో రైతు, వ్యవసాయ కార్మిక, ట్రేడ్ యూనియన్, యువజన, విద్యార్థిని, మహిళా సంఘాలను పునరుద్ధరించి పనిచేయించుటకు సబ్-కమిటీలను, నియమించారు. పార్టీ వర్గ త్వాన్ని, 250 నుండి 500 కు పెంచడానికి నిర్ణయం జరిగింది. జిల్లా మొత్తం పైన రు. 8000/-ల పార్టీనిధి వసూలు చేయుటకు కార్యక్రమం తీసుకోబడింది.

పోటీపార్టీవారి అరెస్టులపై ఖండన

దేశ వ్యాపితంగా పోటీ కమ్యూనిస్టుపార్టీ నాయకులను కార్యకర్తలను అరెస్టు చేయడాన్ని కార్యవర్గం ఖండించింది శేరళ ఎన్నికలకు, ఆహార సమస్యకు, ధరల సమస్యకు సంబంధించిన సంఘీభానికి ఈ అరెస్టులకు ఏమీ సంబంధం లేదని ప్రభుత్వం చెప్పే వాదనలను కార్యవర్గం తిరస్కరించింది. అరెస్టు చేసినవారందరినీ తక్షణం విడుదల చేయాలని, లేనియెడల ఆందోళనను కోర్టులో దుబుపు చేసుకోవలసిన బాధ్యత ప్రభుత్వం పైన వున్నదని కార్యవర్గం డిమాండు చేసింది.

దేశరక్షణ చట్టాన్ని పునసంపరించుకోవాలనీ దానిని తరచు ప్రజాహ్యమిక హక్కులను భగ్నపరచడానికి పునయోగించడాన్ని కార్యవర్గం తీవ్రంగా వ్యతిరేకించింది.

తుంగభద్ర ఎగువకాల్వ

మరొక తీర్మానంలో తుంగభద్ర ఎగువ కాల్వ రెండవదశను 4 వ పంచవర్ష ప్రణాళిలో చేర్చకపోవడాన్ని గురించి కార్యవర్గం ఆశ్చర్యాన్ని ప్రకటించింది, తరచు కరువుకు గురియవుతున్న కడపజిల్లా ప్రజలకు మౌలికమైన అన్యాయం జరిగిందని, ఈ విషయంలో జిల్లాప్రజలు తీవ్రమైన ఆందోళన సాగించాలని, దానికి ఇష్టిట్ సమావేశంలో కాపనపల్లు రాష్ట్ర మంత్రివర్గములోని గట్టి వ్యతిరేకిని, 4 వ ప్రణాళికలో చేర్పించే కృషి చేయాలని కార్యవర్గం విజ్ఞప్తిచేసింది.

సర్వేట్రైనింగ్ పాసైన కరణాలకు ఉద్యోగం రాకుండా చేసేయత్నం

నూజివీడు, జనవరి 23

కృష్ణాజిల్లా నూజివీడులో గత నెలరోజుల నుండి గ్రామోద్యోగులైన కరణాలకు సర్వే ట్రైనింగు నిమిత్తం పెంటను నడుస్తూంది. ఇందులో 80 మంది విద్యార్థులు పొల్గొంటున్నారు జనవరి 28, 27 శేదీలలో యీ విద్యార్థులకు పరీక్షలు జరగనున్నాయి.

ఈ ట్రైనింగ్ పెంటరులో నూజీవీడుతాలూకా రేవల్లె గ్రామానికి చెందిన విద్యార్థులు ఇద్దరు వున్నారు. వారిద్దరు ఉద్యోగం కోసరం దరఖాస్తు పెట్టుకొనియున్నారు. వారిద్దరికి సర్వే ట్రైనింగు ప్యాస్ అయిన తర్వాత వుద్యోగార్హతకు నిర్ణయించుటకు అధికారులు నిర్ణయించారు ఇప్పుడు యీ విద్యార్థులలో ఒకరిని సర్వే ట్రైనింగులో ప్యాసు కాకుండా చేయుటకు రేవల్లె గ్రామంలోని అధికారపార్టికి చెందినవాడు, పెంటకు పరీక్షాధికారిని కట్టుకొని, తమ పలుకుబడిద్వారా ప్రభుత్వంలోని ఇతర వ్యక్తుల ద్వారా ఒత్తిడిపెట్టించి వారికి వ్యతిరేకమైన వ్యక్తిని తప్పించుటకు గట్టి ప్రయత్నం జరుగుతున్నట్లు తెలిసి, విద్యార్థులు

రామచంద్రపురం తా॥లో రు. 5000 ల నిధివసూలు నిర్ణయం

తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమం

మండపేట, జనవరి 23

తూర్పు గోదావరిజిల్లా, రామచంద్రపురం తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశము జనవరి 18, 19 శేదీలలో మండపేటలో శ్రీ కొరపాటి సూర్యనారాయణగారి అధ్యక్షతను జరిగినది

తాలూకాలో కమ్యూనిస్టు పార్టీకి సంబంధమున్న 45 గ్రామాలలోను 600 సభ్యత్వము నకు తక్కువకాకుండా పార్టీ సభ్యులను చేర్పించుటకు దీనిని ఫిబ్రవరి నెలాఖరుకూ ర్తి చేయుటకు నిర్ణయించారు ఈ విషయంలో కార్యవర్గ సభ్యులకు బాధ్యత యిచ్చారు. తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యాలయం మండపేటలో పెట్టుటకు నిర్ణయించారు.

ఫిబ్రవరి, మార్చి నెలలో పార్టినిధి వసూళ్ళకు కార్యవరం వివరమైన కార్యక్రమం చేసుకొంది. 5000 రూపాయిల పార్టినిధి వసూలుచేయుటకు నిర్ణయించారు

పార్టినిధి వసూలు సందర్భంలో ఏపిగ్రామాలలో ఏపే శేదీలలో బహిరంగసభలు జరపాలో వివరంగా శేదీలుకూడా నిర్ణయించడం జరిగినది ఈ బహిరంగ సభలలో తూర్పు గోదావరి జిల్లాకార్యదర్శి వర్గసభ్యులు శ్రీ పెసలాటి వెంకట్రావు, రామచంద్రపురం తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ కానన సభ్యులు శ్రీ పాలదర్ల వనన రామన్నగార్లు వాగ్దానులకు స్థానికకార్యకర్తలతో కలిసివుండి వసూళ్ళకు యింటింటికి వీధి తిరుగుటకు వివరమైన కార్యక్రమం వేసుకొన్నారు.

జూనియర్ సివిల్ జడ్జిరక్షక దళం ఈ వసూళ్ల కార్యక్రమంలో పాల్గొని బహిరంగ సభలలో ఉపన్యాసాలు ఇవ్వడం జరుగుతుంది. సమావేశం 27 వ. శేదీ మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమై 28 శేదీ రాత్రి వరకూ వుంటుంది 29 వ. శేదీ ఉదయం కార్యవర్గ సమావేశం వుంటుంది

తటపటాయింపులు

(శ వ పేజీ తరువాయి)

భారతదేశానికి కలిగిన ప్రతిష్ట దిగజారింది. భారత విదేశాంగ విధానాన్ని చేత బుద్ధి కాని, నడిపిస్తున్నవారికి ఈ అంశం ఒక్కటే కర్తవ్య నిర్దేశం చేయగలదు, ఈ వేళ మన దేశం ఏ ప్రధాన సమస్యమీదనయినా వారి తటనటాంతపు కనకరవిందంతో వెంటనే మన దేశాన్ని అనుమానిస్తారు. సూతనంగా అధివృద్ధి పొందుతున్న దేశాలూ సోవియట్ దేశాలూ అనుమానిస్తాయి, నేడు ప్రపంచంలో వీనికున్న ప్రాముఖ్యత అధికం అసే భారతదేశానికి మిత్రులు కూడా.

అంతర్జాతీయం

ఈ విద్యాదులంతా గత నెలరోజుల నుండి అనేక వ్యయ ప్రయాసలకోర్చి వారిక్షణిక విద్య మునుతున్నదశలో యీనా ర్త బహిరంగ మగుట వల్ల ఇంకా ఎంతమంది యీయాంటి ప్రమాదం సంభవించుటందోనని భయవడుచున్నాడు.

(వి. వి)

పర్కాల తాలూకాలో రాబీపంటపై శిస్తు మాఫీకై రెవెన్యూ మంత్రికి మహజర్

పర్కాల, జనవరి 23

ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డిగారికి పర్కాలతాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పైరాదాసు, తాలూక కమిటీ సభ్యులు, శ్రీ ఎవ్ వీక్షపతి, పర్కాల తాలూకా రైతు సంఘ అధ్యక్షులు శ్రీ చెన్నారెడ్డిగార్లు తాలూకా వ టల నష్టితులపై సెమోరాండం యిచ్చారు.

పర్కాల తాలూకాలో యీ సంవత్సరము రాబీ పంటలు పూర్తిగా పోయినందున రబ్బీ సంవత్సరం అపు చేయాలని మంత్రిని అర్థించారు.

'సరిహద్దు ప్రాంతాలకు వేరేకాదవ తినినట్లు యితే తిరుపురిగిరి, రేగొండ, భూగిరిపేట గ్రామాలలో సుమారు 3000 ఎకరములు తరి కొత్తు కాగలదు అదే కాలువ మొత్తగురాలూ చునపూరము వెదుపులోకి తినినవదల 800 ఎకరాలు పాగుఅయి ఆహార తత్తి కొరుపడగలదు' అని తెలిపారు.

పాగువేస్తున్న పేదలకు లావుపీ మాసురుపై ఎట్టారిద్యానికూడా వాడు కోరాడు.

మే దినోత్సవంనాటికి గుంటూరుజిల్లాలో రు 70 వేలు పార్టీనిధి వసూలుకు కార్యక్రమం

తెనాలిలో జరిగిన జిల్లా కమ్యూనిస్టుసమితి సమావేశ నిర్ణయాలు

తెనాలి, జనవరి 24

గుంటూరుజిల్లాలోపార్టీకార్యక్రమాలను ద్విగుణీకృతోత్సాహంతో సాగించడానికి మార్చి నెలాఖరులోగా రు 50 వేలు మేదినోత్సవం నాటికి మరొక రు 20 వేలు మొత్తంరు 70 వేలు పార్టినిధి వసూలు చేయాలని ఇక్కడ జరిగిన జిల్లా కమ్యూనిస్టు సమితి నిర్ణయించింది.

జనవరి 16, 17, 18 శేదీల్లో గుంటూరు జిల్లా కమ్యూనిస్టు సమితిసమావేశం తెనాలిలో జరిగింది సమావేశానికి శ్రీ కోటా వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు.

జిల్లాకార్యదర్శి నర్సయ్య శ్రీ కొత్త గడ్డి వెంకట్రాయుయ్య ఆకాలమరణానికి సమితి ధ్వనతాపాన్ని తెలియజేస్తూ తీర్మానించి ది.

పోటీపార్టీనాయకుల కార్యకర్తలపై అరెస్టులను విరసిస్తూ మరొక తీర్మానం చేసింది

ప్రదేశ్ సమితి కార్యదర్శి శ్రీ రాజశేఖరరెడ్డి బొంబాయిలో జరిగిన పార్టీ కాంగ్రెసు ప్రాముఖ్యతను మహాసభ నిర్ణయాలను వివరించారు. ప్రదేశ్ కార్యవర్గం ఇటీవల సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వివరించారు.

జిల్లా సమితి కార్యదర్శి శ్రీ శ్రీ కృష్ణ జిల్లాలో పార్టీ ముందున్న బాధ్యతలు, వివిధ సబ్ కమిటీల నిర్మాణం అనంతరం, జిల్లా కేంద్ర బలవర్తరం చేయవలసిన అవసరం వివరించారు.

వివిధ తాలూకాల రాజకీయ, నిర్మాణ పరిస్థితులపై సమితి సభ్యులు రిపోర్టింగు అనంతరం రానున్న రెండు మాసాలకు నిర్దిష్ట కార్యక్రమం తీసుకొన్నారు దిగువ సబ్‌కమిటీలను నియమించారు.

కార్యక్రమంగం: శ్రీ యం తుల కనకరత్నగయ్య శె. యం. లింగం, పి. శ్రీరాములు, సి. గంగాధరరావు. యం.. అప్పిరెడ్డి, వి లక్ష్మయ్య, శె సుబ్బారెడ్డి

రైతు,వ్యవసాయకార్మికసంగం: శ్రీయుతులు పంగులూరి కోటేశ్వరరావు, యం. నాగిరెడ్డి వెంకటస్వామి మెల్ల వెంకటసుబ్బయ్య, కృపానందం, గొరిక్రపూడి తోపన్. మిక్షన వెంకట సుబ్బయ్య.

చేనేత: శ్రీయుతులు గంజి ముసలయ్య, మల్లికార్జున చిమ్మన నాగమోహణం యువజన: శ్రీయుతులు వి. శె. మోహనరావు, ఈదర పాంతరావు, నల్లమోసు వెంకటేశ్వర్లు, నల్లూరి వెంకటేశ్వర్లు పార్టీ సిద్ధాంత రాజకీయ శిక్షణ: పి. వి. శేషయ్య, వి శ్రీరాములు, వి. శ్రీకృష్ణ, శ్రీ మందపాటి నాగిరెడ్డి స్థానిక సంస్థలు. మహిళారంగ బాధ్యులకు పంపాలిస్తూ వుండాలి. శ్రీ శ్రీకృష్ణ విద్యార్థి యువజన రంగాల బాధ్యులకు సహాయపడాలి.

జిల్లాలో మార్చి నెలాఖయ లోపల 50 వేలు పే దినోత్సవ నాటికి మరొక 20 వేలు మొత్తం 70 వేలు పార్టినిధి, వసూలుచేయాలని వచ్చే రెండు మాసాల్లో పార్టీ కార్యక్రమాన్ని వివరిస్తూ రాజకీయ ప్రచారం ప్రజా సంఘాలసహకారంతో చేర్పించాలని బాధ్యతలను తీసుకొన్నారు.

నేపాల్‌కు పాక్ యింజనీర్లు

కాశ్మీరు, జనవరి 24

నేపాల్‌లో రెండుకమ్యూనికేషన్ల మార్గాలలో స్థానిక యింజనీర్లకు శాయపడేందుకు పాకిస్తాన్‌నుండి కొందరు యింజనీర్లు విన్న యిక్కడకు వచ్చారు.

ఇరాన్ ప్రధానికి శ్రీ శాస్త్రి సందేశం

న్యూఢిల్లీ, జనవరి 24

ఇరాన్ ప్రధాని మన్సూర్‌పై యీ వారం జరిగిన హత్యా ప్రయత్నం పట్ల తమ ఆందోళననూ ఆయన ఆరోగ్యాన్ని కోరుతూ శుభాకాంక్షలనూ తెలియజేస్తూ భారత ప్రధాని శ్రీ శాస్త్రి నిన్న ఇరాన్ ప్రభుత్వానికి ఒక సందేశం పంపినారు.

తెనాలి సంగీత నృత్య కళాశాల వార్షికోత్సవం

తెనాలి, జనవరి 22

ఈ నెల 17 వ శేదీన స్థానిక 'సంగీత నృత్యకళాశాల' ప్రథమ వార్షికోత్సవము సబ్‌జడ్జి శ్రీ యస్. వి. కృష్ణమూర్తి అధ్యక్షతను నాగకళామందిర్‌లో జరిగి ది. శ్రీయులవర్తి రాజారావు సభికులకు స్వాగతం చెప్పాడు. శ్రీ యస్ వి. చొదరి వార్షిక వివేదికసమర్పిస్తూ కళాశాలలో 45 గురు శిక్షణ పొందుతున్నారనీ, వీరు గత సంవత్సరం 20 ప్రదర్శన లిచ్చారనీ దీనిని

ఆంధ్రప్రదేశ్ పట్టణాల్లో బియ్యం కటకట ఏర్పడే సూచనలు

స్థానిక అవసరాలు గుర్తించకుండా బైట రాష్ట్రాలకు బియ్యం ఎగుమతి ఫలితం

విజయవాడ బియ్యం వర్తక సంఘ దశమ వార్షిక సభలో పలువురి భయాందోళనలు

విజయవాడ జనవరి 24

ఆంధ్రరాష్ట్రి అవసరాలు గమనించకుండా యితర రాష్ట్రాలకు ఇప్పటికే చాలా బియ్యం ఎగుమతి అయిపోతున్నవనీ, ఇదే విధంగా ఎగుమతులు సాగితే రెండుమూడునెలలలో ఆంధ్రదేశ పట్టణాలలో బియ్యానికి కటకట ఏర్పడగలదనీ, నే డిక్కడ జరిగిన విజయవాడ బియ్యం వర్తకుల సంఘ దశమ వార్షికోత్సవ సందర్భంలో పలువురు భయాందోళనలు వెలిబుచ్చారు

జనవరినెలకు ప్రభుత్వం నేకరించవలసిన బియ్యంకోటాలు అప్పుడే పేకరించలేనిస్థితి ఏర్పడి దనీ, పేదరైతులు, సామాన్యరైతులు అప్పుడే తమ అవసరాలకు ధాన్యాన్ని అమ్మి వేశారనీ, అందుచేత పెద్దపెద్ద భూస్వాములు గ్రామాలలో నిల్వచేసిన ధాన్యాన్ని సేకరించడానికి ప్రభుత్వం ఇప్పటినుండి సన్నద్ధంకాక పోతే ఆహారసమస్యకు పరిష్కారమార్గం కోదరీ ఉసన్యాసకులు హెచ్చరించారు

కృష్ణా జిల్లా రైసుమిల్లర్స్ హాలులో జరిగిన ఈ సభలో పెద్ద భూస్వాములకు మిల్లర్లకు చిల్లర వర్తకులకు మధ్యగల పై రు ద్ధ్యా లు స్పష్టంగా వ్యక్తమయ్యాయి. వ్ర భు త్వం భూస్వాములవట్ల పక్షపాతం వహించుతుందని పలువురు విమర్శించారు.

ఈ సభకు జిల్లా కలెక్టరు రానంసున సబ్ కలెక్టరు శ్రీ చక్రవర్తి సభను ప్రారంభించారు. స్థానిక కా ప న స భ్యు లు శ్రీ టి. వి. ఎస్ భంపతిరావు అధ్యక్షత వహించారు. సంఘాధ్యక్షులు శ్రీ పొట్టి సత్యనారాయణ ఆహ్వానితులకు స్వాగతం ఇచ్చారు.

విజయవాడ వాడకందారుల ప్రాంతం గనుక అవిధంగా గెజెట్ ప్రకటనచేసి కంట్రోలు రేటుపైన క్వింటాల్‌కు రు 2 లు చొప్పునరఫా వాణా ఖర్చులు ఆసుమతించాలని స్వాగతవ్యతంలో కోరిన కొద్దికి సబ్‌కలెక్టర్ సమాధానం చెబుతూ, ఈవిషయాన్ని కలెక్టరు పరిశీలిస్తున్నా రనీ, ప్రభుత్వానికికూడా తాము తెలుపుతామనీ అన్నారు.

ప్రత్యేక సి. ఐ. డి. రిపోర్టుల ద్వారా ఎవరు హెచ్చుధరలకు అమ్ముతున్నదీ తాము తెలుసుకొంటున్నామనీ, అందుచేత వర్తకులు వక్రమమైన ధరలకు బియ్యాన్ని అమ్మాలని అన్నారు.

తరువాత విజయవాడ వా ణి జ్య పరి శ్రమల సంఘ చైర్మన్ శ్రీ వచ్చావులపు వెంకట సుబ్బారావు మాట్లాడుతూ, దొం గ వ ర్తకులను, దొంగ విల్వాదారులనూ ఎట్టుకొని శిక్షించడానికి తాము వ్యతిరేకం కాదనీ, అదే వసయంలో ఆహార ధాన్యాలను అధికధరలు ఆపేక్షతో మార్కెట్‌కి రాకుండా తొక్కిపెడుతున్న భూస్వాములపై కూడా తగుచర్య తీసుకోవాలనీఅన్నారు.

ఆహారధాన్యాల నిల్వలను ప్రకటించవలసిందని ప్రభుత్వం ఉత్తర్వు చేసినప్పటినుండి వర్తకులు ఎక్కువమంది తమ నిల్వలను ప్రక టించారనీ, కాని గ్రామాలలోని పెద్దభూస్వాములు ప్రకటించలేదనీ వారిని ప్రభుత్వం ఏమీ చేయ లేకపోయిందనీ అన్నారు

ఆంధ్రప్రదేశ్ రైసుమిల్లర్స్ సంఘసంయు క్త కార్యదర్శి శ్రీ కొల్లోళ్ళయ్య మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రి అవసరాలను గమనించకుండా బైట రాష్ట్రాలకు ఎగుమతులు చేయటంగా జరుగు తున్నాయనీ, జనవరి నెలలో గుంటూరు జిల్లాలో 16 వేల టన్నుల బియ్యం వసూలు చేయవలసి ఉండగా 10 వేల టన్నులు కూడా వసూలవలేదనీ అదేవిధంగా ఉభయగోదావరి, కృష్ణాజిల్లాలో కూడా జనవరి నెల కోటాలు వసూలు పూ ర్తి కావడంలేదనీ దీనికి కారణం ఇతరరకు మార్కెట్లోకి వచ్చిన వసుకు ఏమి మిగల కుండా ఇతర రాష్ట్రాలకు ఎగుమతి కావడ మేనన్నారు. స్థానికఅవసరాలకుపోను మిగి లినదే ఇతర రాష్ట్రాలకు ఇవ్వాలన్నారు లేనిపక్షంలో రెండు మూడు నెల్లలో కటకట ఏర్పడగలదన్నారు. ఆంధ్రనుండి బియ్యాం ఇతర రాష్ట్రాలకు పంపుతున్నప్పుడు ఇతర రాష్ట్రాలనుండి రావలసిన వస్తువులను స్వేచ్ఛగా తెచ్చుకోడానికి కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేయా లన్నారు.

తరువాత శ్రీ అన్నవరపు సుబ్బారావు గుప్త మాట్లాడుతూ, ప్రభుత్వ కం ట్రో లు రేటు ధాన్యం రు 28-8-0 రు 29/- అయి ఉండగా, రైసుమిల్లర్లు రు30-8-0 రు 31-8-0 లకు ఎడుకుకొంటున్నారనివిన్నించారు రైసు మిల్లర్లు తీవ్రంగా హెచ్చరేటుకుకొనడం చిట్ట చివరకు అవినీతికి దారితీస్తుందని అన్నాడు మిల్లర్లు, వర్తకులు అందరూ కలిసి త్వరలో సహకార వం మూ లం ను ఏర్పరచుకోవడం మంచి దన్నారు

శ్రీ పొట్టి సత్యనారాయణగారి వం ద న సమర్పణతో సభ ముగిసింది. సభ ముం దు అల్పాహారవిందు జరిగింది

నూతన కార్యవర్గం

నూతన సంవత్సర అధ్యక్షులుగా శ్రీ పొట్టి సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా శ్రీ కొండా రాజయ్య, కార్యదర్శిగా శ్రీ పెద్దుమాళ్ళ వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శులుగా శ్రీ వరదా వెంకటేశ్వరరావు, శ్రీ గార్లపూడి ప్రసాదరావు కోశాధికారిగా శ్రీ గొర్లపాటి వెంకట్రామయ్యగార్లను ఎన్ను కున్నారు.

పథనంతరం శ్రీ కర్నాటి లక్ష్మీనరసయ్య అండ్ పార్టీవారు 'పెనిదెంబు పట్టయ్య" నాట కాన్ని ప్రదర్శించారు.

కెయిరో నుండి బొంబాయి రాక

బొంబాయి, జనవరి 25

భారత విద్యా మంత్రి శ్రీ ఎమ్. సి. ఛాగ్లా కారం రోజుల పాటు ఐక్య ఆరబ్ రిపబ్లిక్షను కందర్శించి నేడిక్కడకు తిరిగి వచ్చారు.

భోపాల్‌లో కార్మికుల ప్రదర్శనలు

భోపాల్, జనవరి, 13

వనినుండి తొలగించిన 108 మంది కార్మికు లను తిరిగి వనిలో పెట్టుకోవలసిందిగా కోరుతూ నే డిక్కడ భో పా ల్ లో ని భారీ విద్యుత్ ఎరికరాల ఫ్యాక్టరీ కార్మికులు ప్రదర్శన జరిపారు. కేంద్ర ప్రభుత్వోద్యోగులతో సమానంగా అధిక ధరల అలవెన్సు పెంచా లని కూడా వీరు కోరారు.

ఈ సంఘం నిజమైన ప్రాతినిధ్యం గలిగిన సంఘం కాదనీ అందుచే ఈ సంఘ ప్రతి నిధులతో తాము చర్చలు జరుపబోవడంలేదనీ మేనేజిమెంటు అంటున్నారు.

ప్రభుత్వ రంగంలో ఇంకొక భారీయంత్రాల కర్మాగారం

విశాఖపట్నం, జనవరి 23

ప్రభుత్వరంగంలో మధ్యప్రదేశ్ రాష్ట్రంలో విద్యుచ్ఛే ది భారీయంత్రాల కర్మాగారా నికి కొద్దికాలంలో స్థలనిర్ణయం జరుగుతుందని కేంద్ర భారీ విద్యుత్ శాఖామంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడిక్కడ విలేకరులవారితో చెప్పారు. ఈ కర్మాగారాన్ని నిర్మించడానికి మా త్రం నిర్ణయం అయిపోయిందనీ, కాని స్థల నిర్ణయం ఇంకా నిర్ణయించవలసి వుంది కొత్త పరి శ్రమలను స్థాపించి పరిశ్రమను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం సంకల్పించిన తరువాతనే ఈ కర్మాగారం నిర్మించడం జరుగుతుందనీ ఆయన తెలియజేశారు. తరువాత మూడోపంచవర్ష ప్రణాళిక అరిసే పిన్నతరహా పరిశ్రమల గోష్ఠి కి ప్రారంభోత్సవం చేస్తూ పరిశ్రమల భవిష్యత్తు దిగుమతి అవ్యే ముడిసరుకులపై ఆధారపడి వుండని ఆయన తెలియజేశారు.

కాంగో విముక్తి సైన్యాల పురోగతి

తెల్లమూకల కంగారు; గ్రామీణప్రాంతాలపై షోంబే ముఠా విమానదాడులు

లియోపార్డ్‌విల్లి, జనవరి 24

కాంగో విము క్తి సై న్యా లు బొలోబోపు ఉత్తరంగా 20 మైళ్ళ దూరంలోవున్న ఒక గ్రామాన్ని పట్టు కున్నట్లు వా ర్తి లం ది ద రం తో, బొలోబోలోని శ్వే త జా తి కిరాయి మూ ఠా శ్వే త జా తా ధి కా రు లు హ ఠా త్తు గా ఆక్కడినుండి తరలిపోనారంభించా రు

బొలోబోకి 180 మైళ్ళ దూ రా న వున్న లియోపార్డ్‌విల్లిలో గూడా వీరు వివరీతంగా కంగారు పడిపోతున్నారు

విము క్తి దళాలు కాం గో నదిని దాటాయి, ఈ వార్త తెలిసి బొలోబోనుండి షోంబేవారి సైనిక ఏజెంటు ఒకడు ఆ ప్రాంతానికి బయలు దేరినది అయితే గనుమాపీరి వారికాది చెప్పి తీశాడు. వీరు చెల్లా చెదరయిపోయారు, బొలోబో కేంద్రానికి వారి ఆజా వజా తెలియ లేదు

విమానదాడులు

విము క్తిదళాల దాడికి తట్టు కోలేని ఎదుర్కో బలగాలు, వారి వెనుక ప్రాంతాలోని గ్రామాలపై విమానదాడులు జరుపుతున్నవని ఈ దాడుల్లో తాము 'తిరుగుబాటు స్థావరాలను కూడా హతవిహరమనీ కేంద్రం ధనిస్తున్నట్లు తెలుస్తోంది.

ఫిబ్రవరి మొదటి వారంలో కేంద్ర ఆహార మంత్రి హైదరాబాద్ రామన్నారనీ ముఖ్య మంత్రితో ఆహారసమస్యలపై చర్చిస్తారనీ అర్డినెన్సు విజయవంతంగా అమలు జరిపేట్లు ప్రయత్నిస్తారనీ వ రి శీ ల కు లు అంటున్నారు

పంచవర్షప్రణాళికలను ఆపాలట!

జనసంఘ్ తీర్మానం

విజయవాడ, జనవరి 24

పంచవర్ష ప్రణాళికల అమలును ఆపవేయాలనీ, సోషలిజం పేరుతో పబ్లిక్ రంగాన్ని విస్తరింప చేయటం కట్టిపెట్టాలనీ ఆర్థిక వ్యవహారాలపై జనసంఘ మహాసభ నేడొక తీర్మానం ఆమోదించింది.

ఆర్థికలక్ష్యాలను నిర్ణయించుకోవటంలోనూ ఆర్థిక కార్యక్రమాలను రూపొందించుకోవటం లోనూ వాస్తవ దృక్పథాన్ని అవలంబించాలని కోరింది.

ఆహారమం త్రిదళాలను ర ద్దు చే యా లనీ, ఆహార కార్పొరేషన్ ఆహార వస్తువుల కొను గోలు, పంపిణీ విషయంలో గుత్తాధికారాన్నీ తీసుకోకుండా ప్రై వేటు వ్యాపారుల సరసన వారితో పోటీగా పనిచేయాలని సూచించారు.

రేషనింగ్ పెట్టిన పగరాలలో స్వేచ్ఛా వ్యాపారానికికూడా కొంత అవకాశం ఇవ్వా లన్నారు.

ప్రభుత్వం, ప్రణాళిక సంఘాలయొక్క తలవిధయు వైఖరిని మార్చుకునే విధంగా ప్రజల ఆందోళన చేయాలని, అవకతవక ప్రణాళికలు మార్చాలని కోరుతూ జన సంఘ అందోళన ప్రారంభిస్తుందని అ ధ్యా క్ష ణం లో తెలిపారు.

శ్రీ శాస్త్రి న్యూఢిల్లీ పయనం

బెంగుళూరు, జనవరి 25

మూడురోజులు మైసూరులో పర్యటించిన తరువాత నేడు ప్రధాని శా స్త్రి వతీవమేత ంగా న్యూఢిల్లీ బయలుదేరి వెళ్లారు పార్లమె ంటు సభ్యుల తో కేసీమళ్యాలూకూడా ప్రధాని విమానం లోనే ప్రయాణం చేశా రు శా స్త్రి ఇక్కడ కళావతి జలవిద్యుత్ కేం ద్రానికి ప్రారం భోత్సవం జరిపారు.

భారత విద్యామంత్రి శ్రీ ఎం సి. ఛాగ్లా ఈజిప్టులో తమ వారంరోజుల పర్యటనను ముగించుకొని విన్నరాత్రి భారతదేశానికి తిరుగు ప్రయాణమయ్యారు.

జనవరి 26 న విజయాటాకీస్‌లో బాలల చిత్రాలు

ఏజయవాడ, జనవరి 5

జనవరి 26 వ తేదీ మ ధ్యాహ్నం 12-30 గంటలకు విజయవాడ శ్రీ విజయాటాకీస్‌లో బాలల చిత్రాలు బాలలకు ఉచితంగా ప్రదర్శించబడుతాయి

చర్చిల్ మృతికి సర్వత్రా సంతాపం

లండన్, జనవరి 24

చర్చిల్ మృతికి సంతాపం వెలిబుచ్చుతూ బ్రిటిష్ రాణి ఎలిజబెత్ ప్రధాని విల్సన్‌కు ప్రకటనలు చేశారు.

సర్ విన్‌స్టన్ చర్చిల్ మరణవార్త తనకు, తన కుటుంబానికి తీరని విచారాన్ని కలిగించిం దని, ఎలిజబెత్ రాణి తన సంతాప ప్రకటనలో పేర్కొన్నారు.

బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ విల్సన్ తన సంతాప ప్ర క టన లో 'చరిత్రపోషు ల కాలం నిలిచే ము హా వ్య క్తి చర్చిల్' అని తోహోకు లర్పించారు.

'చర్చిల్ మరణవార్త నాకు చాల విచారాన్ని కలిగించింది. తన జీవిత కాలంలోనే చరిత్రలో పుసిందిన మహావ్యక్తి యావత్ర పంచాన్ని ఢుఃఖసముద్రంలో ముంచి నేడు లోకాంతరాలకు కన్నుమూశాడు. చర్చిల్ వున్నంత కాలం ఆయన విస్మరించరాని మహా వ్యక్తి ఆని ఠ సంతాప ప్ర క టన లో హెరాల్డ్ విల్సన్ పేర్కొన్నారు.

ప్రధాని శాస్త్రి సంతాపం

ప్రధాని శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి, సర్ విన్‌స్టన్ చర్చిల్ మరణించారన్న వార్త విన్న వెంటనే నివ్వెరపోయానని, ఆయన ఎంతో దిగ్భ్రాంతి చెందామని, బ్రిటిష్ ప్రజలకే కాక యావత్ ప్రపంచానికి చర్చిల్ ఒక మహానాయకుడుగా వెలసిల్లారని ప్రధాని శాస్త్రి తమ సంతాప సందేశంలో అన్నారు.

శ్రీ రాధాకృష్ణన్ సంతాప సందేశం

సర్ విన్‌స్టన్ చర్చిల్ మరణించారన్న వార్త విన్న వెంటనే నివ్వెరపోయానని, భారత రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్ తన గాఢసంతాపాన్ని తెలియజేస్తూ, బ్రిటిష్ రాణి ఎలిజబెత్‌కు ఒక సందేశం పంపారు.

సర్ విన్‌స్టన్ చర్చిల్ మరణవార్త విని, మనకు తెలియయున్న బ్రిటిష్ వ్యక్తు ల లో చర్చిల్ మ హా వ్య క్తి అని శ్రీ రాధాకృష్ణన్ అన్నారు.

ఎలిజబెత్ రాణికి పంపిన తన సం తా ప సం దే శం లో శ్రీ రా ధా కృ ష్ణ ఇలా పేర్కొన్నారు:

"చర్చిల్ చేసిన సేవ ఆసాధారణమైనది, మరువరానిది. ఆయన చిరస్మరణీయుడు"

సర్ విన్‌స్టన్ చర్చిల్ మరణవార్త విని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ సి రాజగోపాలాచారి తన గాఢసంతాపాన్ని తెలుపుతూ ఒక సందేశం పంపారు.

యూరప్ ప్రాభవానికి కొఠారాగ్యానికి సర్ విన్‌స్టన్ చర్చిల్ చేసిన గొప్ప సేవకు కొఠారాగ్యకరమైన యూరప్ ఖండం, స్మృతి చిహ్నమని, రాజాజీ తనసంతాప సందేశంలో పేర్కొన్నాడు.

బ్రిటిష్ మాజీమంత్రులు డగవ్‌హ్యూమ్ హెరాల్డ్ మ్యాక్‌మిలన్, లార్డ్ ఎవాన్ (ఆంథోనీ ఈడెన్‌లు) చర్చిల్ వి ర్మా ణం వ ల్ల తమ గాఢ సంతాపాన్ని తెలుపుతూ ఆయనకు తోహోకు లర్పించారు.

కెనడా ప్రధాని లెస్టర్ పియర్సన్ చర్చిల్‌కు తోహోయిలర్పిస్తూ, సర్ విన్‌స్టన్ చర్చిల్ మానవతామూర్తి అని అన్నారు

కెనడా మాజీప్రధాని ప్రస్తుత ప్రతిపక్ష నాయకుడు అయిన జాన్ డీఫెన్ బేకర్ ఒక ప్రకటనచేస్తూ, సర్ విన్‌స్టన్ చర్చిల్ చరిత్రలో ఒక ప్రముఖ వ్య క్తిగా, తన జీవిత కాలంలోనే చిరస్మరణీయుడుగా వరిగణింప బడిన మహావ్యక్తి అని ఆయనకు తోహోయి అర్పించారు.

సోవియట్ మృతికి సంతాపం

మాస్కో, జనవరి 24

నాజీశత్రువుకి వ్యతిరేకంగా రెండవ ప్రపంచ యుద్ధంలో చర్చిల్ చేసిన నిర్విరామకృషి సోవియట్ యూనియన్ ప్రజల స్మృతిలో ఙవ్వటికి మెదులుతున్నదని సోవియట్ ప్రధాని కోసిగిన్, చర్చిల్ మరణవార్తవినగానే బ్రిటిష్ ప్రధాని విల్సన్‌కు పంపిన సంతాప సందేశంలో తెలిపారు.

అవిధంగా చర్చిల్ సతీమణికి కూడా తమ సంతాపాన్ని తెలియచేస్తూ శ్రీ కోసిగిన్, తన తరపున, తన భార్య తరపున సందేశం పంపారు.

బ్రిటిష్ ప్రజలలో మం ఖ భా గం తో సోవియట్ ప్రజలు కూడా భాగంవంచుకొ ంటున్నా రనీ, సోవియట్ ప్రభుత్వం తరపున తన తరపున విల్సన్‌కు పంపిన సందేశంలో కోసిగిన్ వ్యక్తంచేశారు.

ప్రాగ్‌లో

చర్చిల్ మరణించారన్న వా ర్త ను నేటి ఉదయం ఆకాశ్తావేకియాలోని అన్ని రేడియో స్టేషన్లు ప్రసారం చేశాయి. రెండవ ప్రపంచ యుద్ధంలో అ త్యం త క్లిష్ట సంవత్సరాలలో ఆయన వాగ్దానం 1938 లో మ్యూనిక్ ఒడం బడికకు ఆయనమానిన ప్రతిమటనను ప్రాగ్ రేడియో ప్రత్యేకంగా పేర్కొన్నది.

టర్కీ అధ్యక్షుని సంతాపం

చర్చిల్ మరణవార్త 'స్వేచ్ఛాప్రియ' దేశా

"సంఘ వ్యతిరేక శక్తులను అరికట్టడానికి ప్రజాభిప్రాయాన్ని సమీకరించాలి"

శ్రీమతి ఇందిరాగాంధి రిపబ్లిక్ దినోత్సవ సందేశం

న్యూఢిల్లీ, జనవరి 25

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో సమాచారం ప్రాడ్కాస్టింగ్ శాఖ మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి తమ సందేశం యిస్తూ అధిక ధరలు కృత్రిమ కొరతల సమస్యలను ఎదుర్కొనానికి సంఘ వ్యతిరేక శక్తులను అరికట్టడానికి ప్రజాభిప్రాయాన్ని సమీకరించాలని అన్నారు.

లవించినప్పి దుఃఖసాగరంలో ముంచివంది. అది తీరని నగముని ఎలిజబెత్ రాణికి పంపిన సందేశంలో టర్కీ అధ్యక్షుడు జనరల్ గమల్ గుర్సెల్ వ్య క్తంచేశారు.

బర్మండు అధ్యక్షుని తోహోక్లు

మహోన్నత వ్యక్తులలో చర్చిల్ ఒకరని బర్మండు అధ్యక్షుడు డివెలరాతోహోక్లు అ ల్పిం చారు.

యు థాంట్

ఐరాస నిర్మాణంలో చర్చిల్ ప్రముఖ పాత్ర వహించారని ప్రధాని విల్సన్‌కు పంపిన సంతాప సందేశంలో ఐరాస ప్రధాన కార్యదర్శి యుథాంట్ తెలిపాడు.

'సర్ విన్‌స్టన్ చర్చిల్ మృతికి మీ ద్వారా మీ ప్రభుత్వానికి, మీ ప్రజలకు నా హృదయ పూర్వక సంతాపాన్ని తెలుపుతున్నాను.

'అటువంటి చారిత్రక పురుషుని మనను వీడటం, ప్రపంచానికి ముఖ్యంగా బ్రిటన్‌కు పెద్దకొటు అని ఆయన సందేశంలో అన్నది.

జాన్‌సన్ శ్రద్ధాంజలి

సర్ విన్‌స్టన్ చర్చిల్‌కు 'దేవుని శాశ్వత ఆశీర్వచనాలు' లభించాలని బ్రిటిష్ ప్రజలతో పాటు అమెరికా ప్రజలుకూడా ప్రార్థిస్తున్నారని చర్చిల్ మరణవార్త వినగానే అమెరికా అధ్యక్షుడు జాన్సన్ తాను చికిత్స పొం దుతున్న హాస్పిటల్ నుండి ఒక ప్రకటన చేశాడు.

శ్రీ మతి ఇందిరా

చర్చిల్ తన సహకార్తర వ్యక్తిత్వంతో, పాపనంతో, ఈశతాబ్దికంటతిపెద్దగు ప్రపంచానికి చర్చిల్ సతీమణికి సంపిన సంతాప సందేశంలో భారత సమాచారశాఖ మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి తెలిపారు.

చర్చిల్ మృతి యావత్ ప్రపంచానికి తీరని లోటు అని ఆమె అన్నారు.

కామరాజ్

చర్చిల్ మరణించడంతో ప్రపంచం ఒక గ్ర ము ఖ రా జ నీ తి జ్ఞు ని కోల్పోయిందని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ తన సంతాప సందేశంలో వ్యక్తం చేశారు

రెండవ ప్రపంచ యుద్ధంలో ఆయన ప్రదర్శించిన మహా సా హ సం, వీరత్వంచిన పాత్ర ఆమోఘమైనవని ఆయన అన్నారు.

నిరీమాన్

చర్చిల్ మరణవార్త వినగానే చర్చిల్ సతీమణికి బ్రిటిష్ ప్రధాని విల్సన్‌కు నీ హృ దయాని శ్రీమతి నిరీమాన్ బండార నాయకే సంతాప సందేశాలను పంపించారు

అనేక మందిచే మిత్రుడుగాను, శ్రేయోభు గానూ వరిగణింపబడి బ్రిటిష్ మహావ్యక్తిగా గుర్తింపబడిన చర్చిల్‌కు దేశ ప్రజలంతా కన్నీ ళ్ళ ద్దంతో అశ్రు పూరితంగా నేడు కార్యక్రమాన్ని ప్రకటించిందని

'సర్ విన్‌స్టన్ చర్చిల్ మృతికి మీ ద్వారా మీ ప్రభుత్వానికి, మీ ప్రజలకు నా హృదయ పూర్వక సంతాపాన్ని తెలుపుతున్నాను.

'అటువంటి చారిత్రక పురుషుని మనను వీడటం, ప్రపంచానికి ముఖ్యంగా బ్రిటన్‌కు పెద్దకొటు అని ఆయన సందేశంలో అన్నది.

జాన్‌సన్ శ్రద్ధాంజలి

సర్ విన్‌స్టన్ చర్చిల్‌కు 'దేవుని శాశ్వత ఆశీర్వచనాలు' లభించాలని బ్రిటిష్ ప్రజలతో పాటు అమెరికా ప్రార్థిస్తున్నారని చర్చిల్ మరణవార్త వినగానే అమెరికా అధ్యక్షుడు జాన్సన్ తాను చికిత్స పొం దుతున్న హాస్పిటల్ నుండి ఒక ప్రకటన చేశాడు.

శ్రీ మతి ఇందిరా

చర్చిల్ తన సహకార్తర వ్యక్తిత్వంతో, పాపనంతో, ఈశతాబ్దికంటతిపెద్దగు ప్రపంచానికి చర్చిల్ సతీమణికి సంపిన సంతాప సందేశంలో భారత సమాచారశాఖ మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి తెలిపారు.

చర్చిల్ మృతి యావత్ ప్రపంచానికి తీరని లోటు అని ఆమె అన్నారు.

కామరాజ్

చర్చిల్ మరణించడంతో ప్రపంచం ఒక గ్ర ము ఖ రా జ నీ తి జ్ఞు ని కోల్పోయిందని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ తన సంతాప సందేశంలో వ్యక్తం చేశారు

రెండవ ప్రపంచ యుద్ధంలో ఆయన ప్రదర్శించిన మహా సా హ సం, వీరత్వంచిన పాత్ర ఆమోఘమైనవని ఆయన అన్నారు.

నిరీమాన్

చర్చిల్ మరణవార్త వినగానే చర్చిల్ సతీమణికి బ్రిటిష్ ప్రధాని విల్సన్‌కు నీ హృ దయాని శ్రీమతి నిరీమాన్ బండార నాయకే సంతాప సందేశాలను పంపించారు

అనేక మందిచే మిత్రుడుగాను, శ్రేయోభు గానూ వరిగణింపబడి బ్రిటిష్ మహావ్యక్తిగా గుర్తింపబడిన చర్చిల్‌కు దేశ ప్రజలంతా కన్నీ ళ్ళ ద్దంతో అశ్రు పూరితంగా నేడు కార్యక్రమాన్ని ప్రకటించిందని

కేరళ

(12 పేజీ తరువాయి)

లతోఎన్నికలఒప్పందాచేసుకోవాలనే వైఖరిని విడనాడి యస్. యస్ పి పోటీ కమ్యూనిస్టు పార్టీలు వామపక్ష ఐక్యసుమటనలోకి రావాలని కేరళ రాష్ట్రి కమ్యూనిస్టుసమితి కార్య వరు నేడు కోరింది

ఐక్యసంపటనలోకి రావడానికి యస్. యస్ పి, పోటీ కమ్యూనిస్టుపార్టీలకు కష్ట మయినే ఐక్యసంపటనలో కపీసం ఒక అంగీ కారానికివచ్చి ముక్కోణపు పోటీలవలితంగా ఎక్కువ నియోజకవర్గాలలో కాంగ్రెస్ విజయం పొందేందుకు అవకాశం లేకుండా చేయాలని విజ్ఞప్తిచేసింది వామపక్ష సంపటనలోఅటువంటి అవగాహనకు వస్తే, అందుకు వరికరించడానికి కమ్యూనిస్టు పార్టీ నర్వదా సిద్ధంగా వుందనీ, కేరళలో వామపక్షశక్తుల మధ్య ఐక్యతా సాధనకు రాష్ట్రంలో వామపక్ష ప్రభుత్వ స్థాపన మకు కమ్యూనిస్టుపార్టీ తన ప్రయత్నాన్ని మాసు కోపని క్యాబర్గం పేర్కొన్నది.

పోటీపార్టీనాయకుల విమువలత్తై నంబూద్రిపాద్ విజ్ఞప్తి

తిరువనంతపురం, జనవరి 24

రక్షణ శక్తుల క్రింద అరెస్టుచేసిన పోటీ కమ్యూనిస్టు లందరినీ విడుదల చేయవలసిందిగ నంబూద్రిపాద్ నే డుదయం హోం మంత్రి నందాను కోరాడు

(ఈ వార్త నిన్న క్లుప్తంగా యిచ్చాము)

కేరళ ఎన్నికల్లో ఆభ్యర్థులుగా పోటీ చేస్తున్నవారినయిా కపీసం పెరోల్‌పైన విడుదల చేయమని కోరాడు.

దిపెన్యూల కమిటుంబాలకు ఆలవెన్సులు ఇవ్వనికూడా ఆయన కోరాడు

పెరోల్‌మీదనయినా కొందరు దిపెన్యూ లను విడుదల చేయనున్న, తన కోర్కెలను నందా ఆమోదించే మానస కనిపి చలేదని నంబూ దిపాద్ రాష్ట్రాతక్షకులవారితో అన్నాడు.

దిపెన్యూల కమిటు బాలకు ఆలవెన్సులు యిచ్చే విషయాన్ని పరిశీలిస్తామని మాత్రం నందా ఆన్నారని చెప్పారు.

న-దా, నంబూదిపాద్‌ల మధ్య రా ష్ట్ర భవన్‌లో జరిగిన ఈ చర్చలు సు మా రు 20 నిముషాలు పైగా జరిగాయి

శ్రీ నందా ఈ రోజు పలువురు రాష్ట్రి కాంగ్రెస్ నాయకులతోకూడా మాట్లాడారు

ఆర్ యస్. పి. నాయకుడు శ్రీ కరుణ్ నాయర్‌కూడా ఈరోజు నందాతో మాట్లాడాడు.

నంబూద్రిపాద్ అమకాశవాద వైఖరి

జి. ఎ. అహ్మద్ విమర్శ

కాలికట్, జనవరి 24

మతవాద, మితవాద పార్టీలతో చేతులు కలపటంద్వారా పోటీ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ నంబూద్రిపాద్ వచ్చి ఆవకాశవాద వై ఖరిని అవలంబిస్తున్నారని కమ్యూనిస్టుపార్టీ కేంద్ర నాయకుడు శ్రీ జి. ఎ. అహ్మద్ నే డిక్కడ అన్నాడు.

భారత కమ్యూనిస్టుపార్టీపై అయనకున్న కసికొద్దీ కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థుడు విజయం పొందకుండా ఎలాగయినా ఠంటాబడి ఏదో ఒక విధంగా చూడాలనే ధ్యేయంతో నంబూద్రి పాద్ వ్యవహరిస్తున్నారని అన్నాడు.

కమ్యూనిస్టుపార్టీ (ప్రజాస్వామిక సూత్ర కట్టుబడి ఎన్నికల్లో పోరాడుతుందిగాని అవిశ్వసి విరోధక పార్టీతో చేతులు కలవదని అహ్మద్ స్పష్టం చేశారు.

హోమ కానున్న ప్రపంచ ప్ర ము ఖ లో ఫ్రాన్సు అధ్యక్షుడు డిగాల్, అమెరికా ఉపా ధ్యక్షుడు హుంఫ్రీ కూడ ఉండగలరని తెలు స్తూంది.

భారతప్రభుత్వం కరపున శ్రీమతి ఇందిరా గాంధీ పార్టొంటారని తెలుస్తూంది.

సోవియట్ ప్రధాని కోసిగిన్ రేపు అధ్య క్షుడు మికోయన్, రేపు మరొక అగ్రనాయ కుడు హోదా కావున్ననికూడా తెలుస్తున్నది.

కామన్‌వెల్త్ దేశాలకు, తదితర దేశాల ప్రభుత్వాలకు తమ ప్రతినిధులను ధ ర్భ ల్ రోజుల్లోగా ఆహ్వానించడం ప వవంచ నదిగా ఆస్ట్రేలియాపంపినట్లు బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటించింది.

నేతాజీ జయంతి

కలకత్తా, జనవరి 24

తూర్పు కలకత్తాలో నగర విభివృద్ధినంయం నేతాజీ స్మారకంగా ఒక నేతాజీ నిలయాన్ని స్థాపించారు

ఈ నిలయానికి ప్రారంభోత్సవంచేస్తూ బెంగాల్ ముఖ్యమంత్రి పి. సి సేన్ దేశభక్తి ఔదార్య ఆత్మత్యాగాలకు నేతాజీ పుట్టినిల్లని ఆటువంటి ఆదర్శగుణాలను ప్రజలు అలవరచు కొని దేశరక్షణ సమయాలలో యీ ఆదర్శ గుణాలను వెల్లడిచేయాలని తెలియజేశారు.

సభాప్రారంభానికి ముందు రాజకీయ నాయ కులతో గొవ్వ పూలేగింపు జరిగింది. ఇక్కడ పున్న నేతాజీ భవన్. మహాభాతి పాదనలవద్ద ప్రజలు తండోప తండాలుగా రోజంతావున్నారు. నేతాజీ భవనంవద్ద, అయకు సంబంధించిన వస్తువులన్నింటి ప్రజలు చూడడానికి వీలుగా పుంచారు పుసుము. స్త్రీలు బాలబాలికలు గుంపులు గుంపులుగా వచ్చి చూచిపోయారు.

నేతాజీ జన్మదినోత్సవాన్ని నిర్వహిస్తున్న కలకత్తా కేంద్రకమిటీ, కలకత్తా దక్షిణ, ఉత్తర ప్రాంతాలనుండి రెండు పూలేగింపు లుగా బయలుదేరి ఎస్ప్లనేడ్ మైదానంలో కలిసాయి. ఇక్కడే గొవ్వ బహిరంగసభ జరిగింది ప్రముఖ నాయకులతోపాటు రామ మనోహర లోహియా, డాం రమేష్‌చంద్ర మజుందార్‌లు పాల్గొన్నారు లోహియా మాట్లాడుతూ మాతృదేశ బందవిముక్తికి పాటుపడిన ప్రతిమోధుడూ చరిత్ర పుటలలో లిఖించబడతారని చెప్పారు.

భారతదేశ దేశీయ విదేశీయ పరిస్థితులు కాకు చీకట్లలో వున్నవని ఆబా టి ఎరిస్థితిలో నేతాజీ ఆదర్శ రాలను వినియోగించుకోవాలనీ అనుచు తెలియజేశారు. నేతాజీ మరణ మ స్యను పరిష్కరించడానికి ప్రభుత్వం చేసిన ప్రయత్నం ప్రజలలో విశ్వాసాన్ని తొలగించడానికి బదులు వివాదాల్ని రగుల్కొల్పించనీ ఆయన అన్నారు.

ఒరిస్సాలో

నేతాజీ జన్మస్థలం పెరినోటు ఆయన కడుకొల్ య

జూపూడి పంచాయతీ

రెండవ నోటీసు

గుంటూరుజిల్లా-దాచవ రాలాకా-జూపూడి గ్రామ పంచాయతీ పరిధిలోని యీ దిగువ తెలిపిన పనిచేయుటకు ది 11-2-1965 వ తేదీ ఉదయము 11 గంటలకు యీ దిగువ సంతకము చేసినవారిచే పిలువ చేయబడిన రెండవ టెండర్లు తీసుకొనబడును. ఆదే తేదీ పాయంత్రము 3 గంటలకు హాజరైన రెండవ దాతల సమక్షమున తీసుకొనబడిన రెండవ టెండర్లు తెరువబడును.

జూపూడి పంచాయతీ పరిధిలోని వర్లెలో రీడింగు రూమ్ నిర్మించుట:-

ఎస్టిమేటు మొత్తం రు 2800/- (అక్షరాల రెండు వేల ఎనిమిది వందల రూపాయలు)

చెల్లింపవలసిన డిపాజిటు రు 150-00 (అక్షరాల నూటయాభై రూపాయలు)

ఇతర వివరములు ఆఫీసు పనివేళ కాలములో తెలుసుకొనవచ్చును.

కంచేటి కోదేశ్వరరావు,
సర్పంచ్,
జూపూడి, పంచాయతీ, 23-1-1965.

రెండవ నోటీసు

పార్వతీపురం మునిసిపాలిటి

ఈ దిగువ నుదహరించిన ఎస్టిమేటులెక్కవని ఆమోదించుటకుగాను సీలువేసిన రెండవ టెండర్లు 2-2-1965వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు కమీషనరు గారిచేగాని, లేక వారి అనుమతి పొందిన వారిచేగాని తీసుకొనబడి, అదేరోజున సాయంత్రం 4-30 గంటలకు తెరువబడును. రెండవ టెండర్లు 1-2-1965వ తేదీలోగా మునిసిపల్ ఖజానాలో రూ 2.00 అముకట్టి తెప్పించుకొనవలయును. యితర వివరములు, ఆఫీసు పనివేళలలో తెలుసుకొనవచ్చును.

వివరాలు

పార్వతీపురం మునిసిపల్ బుల్ షెడ్డు యార్డులో సైరన్ నెల కొల్పుటకై ఒక కట్టడము కట్టుటకుగాను

ఎస్టిమేటు విలువ రు. 2460/-
డిపాజిట్టు రు. 120/-
పని పూర్తిచేయవలసినకాలం 20 రోజులు

(సం) ది వెంకట్వేశ్వరరావు,
కమీషనరు.

చైనా-రష్యా సరిహద్దు పటం 'అనిర్దిష్ట సరిహద్దు'గా చూపుతూ పెకింగ్ ప్రచురణ

న్యూఢిల్లీ, జనవరి 24

సోవియట్-చైనా సరిహద్దులో పెద్ద భాగాన్ని 'అనిర్దిష్ట సరిహద్దు'గా చూపుతూ చైనా ప్రభుత్వ ప్రచురణ సంస్థ తాజాగా విడుదల చేసిన ఒక గ్రంథంలో యీ పటాలను చేర్చారు. చైనా చూపిన సరిహద్దుల కూడలి నుండి ప్రారంభించి, అమూర్-ఉస్సూరి నదుల ప్రాంతం వరకుగల చైనా సోవియట్ సరిహద్దు యావత్తునూ అనిర్దిష్టమైనదిగానే యీ పటంలో సూచించారు.

ఈ 'సాధన' పూర్వపు దేశ పటాలకు పూర్తిభిన్నంగా వుందనే విషయాన్ని పరిశీలకులు యిప్పటి గుర్తించగలుగు తున్నారు.

1958 లో చైనాలో ప్రచురించబడిన పటంలో ఈ సరిహద్దును నిర్దిష్టమైన సరిహద్దుగా చూపించారు.

పాలశీతల కేంద్రాల ప్రారంభంలో జాప్యం

హనుమాన్ జంక్షన్, జనవరి 22

హనుమాన్, జంక్షన్, పామర్రు పీరంకిలంకు, గుడ్లవల్లేరు మొదలగు చోట్ల యూనిఫ్ వారి సహకారముతో కొన్ని లక్షరూపాయల వ్యయంతో ఏర్పాటుచేయబడిన పాలశీతల కేంద్రములో పాంచేకరణ ప్రారంభం నేటి వరకు కాకున్నందుకు రైతాంగం అందోళన చెందుతున్నారు. ముఖ్యంగా హనుమాన్ జంక్షన్, మరికొన్ని కేంద్రాలలో యంత్రాల బిగింపు కార్యక్రమం పూర్తి అయికూడా చాలా కాలం కావచ్చింది.

కనీసం జూన్ జూలై నెలవరకుకూడా పాంచేకరణ జరుగదేమోనని ఈ ప్రాంత ప్రజలు భావిస్తున్నారు.

గృహనిర్మాణ పథకాల పట్లరాష్ట్రాలఅలసత్వం

కేంద్రమంత్రి ఖన్నా విమర్శ

అహ్మదాబాద్, జనవరి 24

తృతీయ ప్రణాళికలో గృహ నిర్మాణం గురించి పెట్టుకున్న లక్ష్యాలను చాలా రాష్ట్రాలు చేరుకోలేకపోయినవి. ఈరంగంలో జరిగిన అభివృద్ధి చాలా మందకొడిగా వుందని కేంద్ర వర్కు గృహ నిర్మాణశాఖ మంత్రి శ్రీ మెహర్‌చంద్ ఖన్నా నిన్న యిక్కడ ఒక పత్రికా గోష్ఠిలో వెల్లడించారు.

నాలుగో ప్రణాళికలో యీ వద్దు క్రింద కేటాయింపబడే సొమ్ము మూడవ ప్రణాళిక కంటే 3 లేదా 4 రెట్లు హెచ్చుగా వుండబోతున్నది అందుకని తానే స్వయంగా వివిధ రాష్ట్రాలలో పర్యటించి గృహనిర్మాణ పథకాల అమలులో లోపమెక్కడవుందో తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నానని ఆయన చెప్పారు.

3 వ ప్రణాళిక లక్ష్యాన్ని పూర్తిచేసే దిందుకు అవసరమైన దర్యాప్తుతీసుకుంటున్నాం. అవరోధాలు తొలిగించడానికి ప్రయత్నిస్తున్నాం. వివిధ రాష్ట్రాలలో గృహనిర్మాణ బోర్డులు లేదా ఆ బాధ్యతను ఒక ప్రత్యేక మంత్రికి అప్పగించడం వంటివర్యలు తీసుకోవడం జరుగుతున్నది ఇప్పటికి 9 రాష్ట్రాలలో మాత్రమే యిలాంటి బోర్డు ఉన్నవి, అని ఆయన చెప్పారు.

రాష్ట్రబోర్డులు పనిని వేగవంతం చేసేటందుకు కేంద్ర బోర్డును ఏర్పాటుచేస్తాం. గృహ నిర్మాణ విధులను కొన్ని రాష్ట్రాలు యితర పథకాలకు మార్చుతున్న విషయం కేంద్రమంత్రి దృష్టికి వచ్చింది. అలాంటి రాష్ట్రాల విషయంలో ఆ విధంలో కొంత కోత పెట్టడం జరుగుతుంది ఈ విషయం ప్రణాళికా సంఘంతోకూడా చర్చించబోతున్నాం. అని శ్రీ ఖన్నా చెప్పారు.

పారిశ్రామిక గృహ నిర్మాణం

పారిశ్రామిక కార్మికులకోసం ఏర్పరచిన గృహ నిర్మాణ పథకంకింద జరిగిన పనికూడా అతి స్వల్పమని, సమ్రద్రంలో నీటి బొట్టంత ప్రమాణంలో వుందని ఆయన అన్నారు.

కార్మికులకోసం యిళ్లుకట్టే పారిశ్రామిక యాజమానులకోసం దేనికి ద్రవ్యం ఇవ్వడానికి సూచనాత్మక పెట్టుబడి సహాయం వుంటుంది ఇందులో 75 శాతం రుణంగానూ, 25 శాతం సబ్సిడీగానూ లభిస్తుంది. ఇంత సౌకర్యం కల్పించిన పారిశ్రామిక యజమానులు తమవిధిని నిర్వర్తించడ లేకపోతే అందుకు వేరే వద్దనుకు ఆలోచించాల్సి వుంటుంది అని ఆయన అన్నారు.

మురికివాడల నిర్మూలన

మురికివాడల నిర్మూలన కోసం వివిధ రాష్ట్రాలు చట్టాలు చేయాలని కేంద్రం సూచించిందనీ, యీ దరిమిలా జరిగే పనిని 6 మాసాల తరువాత సమీక్షించడం జరుగుతుందనీ ఆయన చెప్పారు

ఇండొనీషియా చర్యకు చౌఎన్‌లై ప్రశంస

ఐరాస నుండి ఉపసంహరించుకున్నందుకు

పారిస్ జనవరి 24

ఐరాస అనేక తప్పులను చేసిందని, దానిని ఉనర్వ్యవస్థీకరించాల్సిన అవసరం ఎంతైనా వున్నదని చౌఎన్-లై నేడన్నారు.

ఐరాసచేసిన తప్పులను వరిదిద్దాలని, దానిని పునర్వ్యవస్థీకరించాల్సిన అవసరం ఎంతైనా వున్నదని అయన అన్నట్లు నవచైనా వార్తా సంస్థ తెలిపింది

ఇండొనీషియా విదేశాంగ మంత్రి సుబాండ్రియో గౌరవార్థం పెకింగ్‌లో జరిగిన విందులో ఆయన ప్రసంగిస్తూ ప్రపంచంలో నాల్గవ వంతు జనాభా కలిగిన చైనా, కొరియా, వియత్నాం లాంటి దేశాలు ఐరాసలో లేవని చౌఎన్-లై అన్నారు.

విప్లవాత్మక ఐరాస ఏర్పడవచ్చునని అమెరికా సామ్రాజ్యవాదం తొత్తుగా వని చేస్తున్న ఐరాసకు, దీనికి పోటీ ప్రపంచన జరగవచ్చునని చౌఎన్-లై అన్నాడు.

ఐరాస నుండి ఇండొనీషియా ఉపసంహరించుకోవాలని అధ్యక్షుడు సోకర్నో తీసుకున్న నిర్ణయం విప్లవాత్మక చర్య అని చౌఎన్-లై ప్రశంసించాడు

అమెరికా సామ్రాజ్యవాదులూ, వారి అనుయాయులూ ఎన్ని అడ్డంకులు వేసినప్పటికీ, మరికొంతమంది దీనిని అర్థంచేసుకోనప్పటికీ, సోకర్నో తీసుకున్న ఈ అద్భుత చర్యకు చరిత్రలో సముచిత స్థానం ఉండగలదని అయన అన్నారు.

సభలు-సమావేశాలు

తెనాలి తాలూకా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ లోకం వెంకటేశ్వరరావు ఈ విధంగా ప్రకటిస్తున్నారు:

తెనాలి తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం జనవరి 28 న తెనాలిలో తాలూకా పార్టీ ఆఫీసులో ఉదయం 11 గంటలకు ప్రారంభమౌతుంది, పట్టణ సకాలంలో సమావేశానికి హాజరుకావాలి, జిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ వేమూరిపల్లి శ్రీ కృష్ణ సమావేశంలో పాల్గొంటారు.

రక్షణ కృషిలో శాస్త్రజ్ఞుల పాత్ర

రక్షణమంత్రి ప్రసంగం

న్యూఢిల్లీ జనవరి 25

విజ్ఞాన శాస్త్రరంగంలో జరిగే కృషికి దేశ రక్షణకూ మధ్య అనాదిగా సంబంధం వుంది అందులో శాస్త్రవేత్తలు, యింజనీర్లు చాలా కీలకమైన పాత్ర నిర్వర్తించాల్సి వుంటుంది. అని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నిన్న యిక్కడ ఒక సభలో చెప్పాడు

దేశ రక్షణకు సైనికుల సంఖ్యను పెంచడం మాత్రమే సరిపోదు ఆర్థిక వ్యవస్థపై యిద్దం కలిగించే తీవ్ర ప్రభావాన్ని తట్టుకోగలిగే దుముకు పారిశ్రామిక స్థోమతును గణనీయంగా పెంపొందించవలసి వుంటుంది అని ఆయన అన్నారు

యుద్ధం జరిగేటప్పుడు దేశ ప్రజలంతా వాడు సైనికులయినా, కాకపోయినా - తమ సాధన సంపత్తినంతటినీ విజయ సాధనకే వినియోగించాల్సి వుంటుంది అంతి కాలంలో ఆ కార్యభారాన్ని వేత్తలు ఆ సైన్యానికిలే ప్రజా జీవితాన్ని సంపన్నంచేసే యితర సాధనాల అభివృద్ధికి కృషి చేస్తారు అన్నారు.

యుద్ధకాలంలో వివిధ వస్తువులకు గిరాకీ హెచ్చుగా వుంటుంది అందుకని వాటి నాణ్యతను నిర్లక్ష్యం చేయవద్దనుకోవడం పొరబాటు, అది చాలా ప్రమాదకరం అని ఆయన హెచ్చరించారు.

మన రవాణా వ్యవస్థ చాలా అసమగ్రంగా వుంది అదంతా పాతకాలంనాటిది. ఈ సమస్యను పరిష్కరించడానికి మన యింజనీర్లు గట్టి కృషి చేయాలని ఆయన ఉద్బోధించారు

కొండప్రాంతాల అభివృద్ధి ఆవశ్యకత

ప్రధాని శాస్త్రి ప్రసంగం

సాగర్, జనవరి 24

దేశ ప్రణాళికలో వెనుకబడిన ప్రాంతాలైన కొండ ప్రాంతాలను వదలివేయటం జరగకూడదని, ఆ ప్రాంతాల అభివృద్ధికి ఉమ్మడి సంస్థను ఏర్పాటు చేయాలనే మైసూరు ముఖ్యమంత్రి నూదన పరికల్పనను పరిశీలించదగినదని ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి నేడిక్కడ ఇక్కడ కళాభవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తూ అన్నారు.

దేశ అర్థికాభివృద్ధికి వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధి మూలాధారమని, అందువల్ల భారతదేశం ఈ రెండురంగాలకు అత్యధిక ప్రాముఖ్యత నివ్వాలని తద్వారా దిగుమతులను తగ్గించుకొని దేశ ఆర్థికాభివృద్ధిని సాధించాలని శ్రీ శాస్త్రి అన్నారు

విద్య అంటే పరీక్షలకోసం పుస్తకాలను చదవటం కాదని, విద్యార్థుల శీలాన్ని, విజ్ఞానాన్ని గుణాత్మకంగా అభివృద్ధి పరచడం విద్య ప్రధానోద్దేశ్యమని శ్రీ శాస్త్రి అన్నారు.

ఈ సంవత్సరం పి. ఐ. డి. సి. సమావేశం కాశ్మీర్‌లో జరుగుతుందని కామరాజ్ నాడార్ ప్రకటించారు.

ప్రణాళికపై చర్చకు ఏ. ఐ. సి. సి సభ

కాంగ్రెస్ అధ్యక్షునికి అభ్యర్థన

న్యూఢిల్లీ జనవరి 25

నాలుగో పంచవర్ష ప్రణాళిక గురించి చర్చించేందుకు ఏ. ఐ. సి. సి ప్రత్యేక సమావేశం జరిపించాలని కాంగ్రెస్ పార్లమెంటు సభ్యుడు శ్రీ యస్. యస్. మిశ్రా నిన్న శ్రీ కామరాజ్ నాడార్‌ను అభ్యర్థించాడు

గత యీ కోర్కెను 70 మంది ఏ. ఐ. సి. సి సభ్యులు బలపరుస్తున్నారని శ్రీ మిశ్రా చెప్పారు

కాంగ్రెస్ నియమావళి ప్రకారం ఏ. ఐ. సి. సి సభ్యులలో మూడో వంతు మంది కోరితే ప్రత్యేక సమావేశం జరపాల్సి వుంటుంది.

ప్రకటన

వర్గిల్ వర్క్స్ మేనేజ్ ఉద్యోగమునకుగాను ఆర్హులగల అభ్యర్థులనుండి దరఖాస్తులు దిగువ సంతకందారునిచే ది 5-2-1965 వరకు స్వీకరించబడును. ఎన్నిక చేయబడిన అభ్యర్థులకు ఆ ఉద్యోగమునకు అనుబంధించబడిన జీతము మరియు అలవెన్సులు అనుమతింపబడును.

(సం) సి సీతారామయ్య
కమీషనర్ అండ్ సెక్రటరీ ఆఫీసరు.

మద్రాసు, జనవరి 24

శ్రీ పి. పి. పి. సెంట్రల్ వర్కుషాపు ఎంప్లాయీస్ అసోసియేషన్‌కు మేనేజ్‌మెంటుకు జరిగిన చట్టబద్ధమైన సంప్రతింపులలో రాజీ కుదరనందుకు కార్మికులు 28 వ తేదీ నుండి సమ్మె ప్రారంభించారు

"Account Test - Executive officers, Part I, II, P W D & Zilla Parishad tests Postal Tuition offered prospectus Free-Apply Account Test Institute, Madras-8"



రిజబ్లిక్ దినోత్సవ శుభాకాంక్షలు

జీవిత పరిణామ సూత్రమే అభ్యుదయం
ప్రగతికి, సౌభాగ్యవంతానికి రోడ్ రవాణా రాచబాట

బి. ఎ. టి. కం.
బొంబే, ఆంధ్ర ట్రాన్స్‌పోర్టు కంపెనీ

మోటారు రవాణా సర్వీసు

రోజువారీ ట్రక్ సర్వీసు
దిగువ ప్రదేశములనుండి లభించును

బొంబాయి నుండి ఆంధ్రప్రదేశ్

ఫోనులు:
బొంబాయి
322027
323715
సికింద్రాబాద్
72861

ఆంధ్రప్రదేశ్
★ హైద్రాబాద్ ★ సికింద్రాబాద్ ★ విజయవాడ ★ గుంటూరు ★ రాజమండ్రి
★ విశాఖపట్టణం ★ విజయనగరం ★ గుల్బర్గా ★ కాకినాడ ★ నెల్లూరు
★ చీరాల ★ కావలి ★ వరంగల్ ★ విజాంబాద్ ★ ..మొ॥

మహారాష్ట్ర స్టేట్
★ ఔరంగాబాద్ ★ జాల్నా ★ బీర్ ★ నాందేడ్ ★ జైపూర్
★ షోలాపూర్ ★ సైలు ★ పర్భాని ★ లాసూర్
★ మన్‌వాట్‌రోడ్ మొ॥

గుజరాత్ స్టేట్
★ అహ్మదాబాద్ బి. ఎ. టి కం. హసన్‌భాయ్ జీవాభాయ్ కాంపౌండ్. నరంగపూర్: ఫోన్ · 61229

భారతదేశంలోని అన్నిప్రాంతములకు మా రోడ్డురవాణాద్వారా మీ సరుకులనుచేరవేయుదుము
రోడ్ రవాణా కంట్రాక్టర్లలోకెల్ల అతి పురాతనమైనది

అహ్మదాబాద్
నుండి
ఆంధ్రప్రదేశ్
ఫోనులు:
హైదరాబాద్
43731
42064
విజయవాడ
1303

బాంబే ఆంధ్ర ట్రాన్స్‌పోర్టు కంపెనీ

(బి. ఎ. టి. కం.)

ఫోనులు: 322027 - 323715] 113 భండారివీధి (చాక్లా) బొంబాయి - 3 [గ్రామ్స్: "CHIDIPIR"

హైద్రాబాద్	బి. ఎ. టి. కంపెనీ	ఓల్డ్‌ఫీల్ కానా	ఫోనులు:	43731. 42064
సికింద్రాబాద్	బి. ఎ. టి. కంపెనీ	మహత్మాగాంధీ రోడ్	ఫోన్ :	72861
విజయవాడ	బి. ఎ. టి. కంపెనీ	తారాపేట	ఫోన్ :	1303

విశాలాంధ్ర విజయ సమితి తరపున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్ విజయవాడ 4 - ప్రధాన సంపాదకుడు: పేటూరు ఐరావతమూర్తి